వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
గురువారం 10, నవంబర్, 2022 16 పేజీలు

## స్పెషల్ సమ్మర్ రివిజన్ ఆఫ్ ఫోటో ఎలక్షన్ రోల్




16లో..

# తొలిమెట్టు గట్టెక్కేనా..!

- మొదటి విడత పూర్తి
- ప్రాథమిక విద్య బలోపేతానికి పెద్దపీట
- విద్యార్థుల సామర్థ్యం పెంపునకు దోహదం




వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త: కరోనా సమయంలో రెండేళ్లు విద్యా వ్యవస్థ గాడిదప్పింది. ఆ సమయంలో విద్యార్థుల సామర్థ్యం కాస్త తగ్గిపోవడంతో తిరిగి విద్యార్థుల్లో పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇప్పుడు ఇప్పుడే పాఠశాలలు సక్రమంగా నడుస్తుండడంతో విద్యార్థులకు నాణ్యమైనా విద్యతో పాటు చదువు పట్ల పట్టు సాధించేందుకు ప్రభుత్వం చర్యలకు పూనుకుంది.

2 లో..

# అనుమతులు లేని బాంబులతో బ్లాస్టింగ్‌లు



- జాతీయ రహదారి పక్కన ఆపై కొత్త కలెక్టరేట్‌కు సమీపంలో
- అధికారులు, ప్రజాప్రతినిధులు చూస్తారు కాని పట్టించుకోరు
- ప్రాణ నష్టం జరితే బాధ్యులు ఎవరు?

ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్: జిల్లా కేంద్రంలో అన్ని శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు ఉంటారు. పనులు చేపట్టాలి అంటే తప్పనిసరిగా అనుమతలు ఉంటేనే ప్రారంభించాలి. కాని జిల్లా కేంద్రానికి చుట్టుపక్కల రియల్ ఎస్టేట్ వ్యాపారులు గుట్టలను బాంబులతోపేల్చి చదునుచేసి ప్లాట్లుగా మార్చి కోట్లు గడిస్తున్నారు. అయితే బ్లాస్టింగ్‌కు తప్పనిసరిగా అనుమతి తీసుకున్న తర్వాతనే పేల్చివేతలు చేపట్టాలి. కాని అవి ఏవీ కూడా వీళ్లకు వర్తించవు. దీనికి కారణం అధికార పార్టీ అండదండలు ఉండటం వల్లనే సాధ్యం అవుతుందనే ఆరోపణలు ఉన్నాయి . ఎక్కడైన బ్లాస్టింగులకు అనుమతి ఇస్తే ఆ ప్రాంతంలో తమకు బ్లాస్టింగ్ అనుమతి ఉందని ఏ శాఖ ద్వారా ఇచ్చారో అదేవిదంగా ఎక్కడి నుండి బాంబులు తెచ్చారో అనే సూచిక బోర్డును ఏర్పాటు చేస్తే ప్రజలు అనుమతి ఉందని బావిస్తారు.

2 లో..

# ఓటర్ జాబిత ప్రచురణను పారదర్శకంగా నిర్వహించాలి



16లో..

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: ముసయిదా ఓటర్ జావితా ప్రచురణను పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు తెలిపారు. బుదవారం కలెక్టర్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ ఓటరు ధృవీకరణ గరుడ యాప్ ఆధార్, అనుసంధానం వంటి పలు అంశాలపై రాజకీయ ప్రతినిధులు, అధికారులకు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

# గ్రామాల్లో పత్తి దళారుల మోసాలు

- అధిక ధర ఆశ చూపి తూకాల్లో దోపిడి
- క్వింటాలుకు 15 నుండి 20 కిలోల తేడా

నడికూడ,ప్రభాతవార్త: ఈ సంవత్సరం పత్తి రైతులకు పంట దిగుబడులు రాక నష్టపోయామని రైతులు మొరపెట్టుకుంటూ ఉంటే మరోవైపు పత్తి దళారులు రైతులను మోసం చేస్తున్నారు.మార్కెట్ రేటు కంటే అధిక రేటు ఆశ చూపి కాంటా కొడుతూ రైతులను ధగా చేస్తున్నారు.ప్రభుత్వం కొనుగోళ్ళు చేయకపోవడంతో ఇదే అదనుగా ఈ దళారులు గ్రామాల్లో తిరుగుతూ ఏ ఖర్చు లేకుండా మార్కెట్ రేట్ కంటే ఎక్కువ రేటు పెడుతామని చెబుతూ రైతుల ఇంటి వద్దే పత్తి కొనుగోలు చేస్తున్నారు.



2 లో..

# తొలిమెట్టు.. గట్టెక్కెనా..!

(మొదటి పేజీ తరువాయి..)

ప్రాథమిక విద్యను బలోపేతం చేసేందుకు ఒకటవో తరగతి నుంచి ఏడవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించింది. అందులో భాగంగా ప్రభుత్వం ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ(ఎఫ్ఎల్ఎన్) ఆధ్వర్యంలో తొలిమెట్టు కార్యక్రమానికి విద్యాశాఖ శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమం ఆగష్టు 15 నుంచి ప్రారంభం కాగా, మొదటి విడత పూర్తి చేసుకుంది. విద్యార్థులకు పూర్వవైభం తీసుకువచ్చేందుకు ప్రభుత్వం మండలానికి ఒకరిని నోడల్ అధికారిగా నియమించింది. అధికారి పర్యవేక్షణలో నలుగురు ఆర్పీలు పనిచేస్తారు. ఈ విద్యార్థుల్లో నైపుణ్యం పెంచెందుకు ఇప్పటికే పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న హెచ్ఎం, ఎస్జీటీలు, స్కూల్ అసిస్టెంట్‌లకు మూడు విడతలుగా ప్రత్యేక శిక్షణ కూడా ఇచ్చారు. దీంతో విద్యార్థుల్లో భాషా పరిజ్ఞానం, గణిత శాస్త్రంలో కూడికలు, తీసివేతలు, గుణకారాలు, భాగహారంపై మరింత పట్టు సాధించేందుకు పక్కా ప్రణాళిలతో విద్య బోధన చేస్తుంటారు. విద్యార్థుల సామర్థ్యం తెలుసుకునేందుకు ప్రత్యేక ప్రశ్నా పత్రం సైతం తయారు చేసింది. విద్యార్థుల ప్రగతిని ప్రతి రోజు కోఆర్డినేటర్ పర్యవేక్షిస్తుంటారు. విద్యార్థులు సాధించిన ప్రగతిని ప్రత్యేక యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో జిల్లా కమిటికి నివేధికలు పంపుతున్నారు. కాని ప్రభుత్వం ఆశించిన రీతిలో కార్యక్రమం ముందుకు సాగుతుందా, లేక గతంలో ప్రవేశపెట్టిన కార్యక్రమాల మాదిరిగా నీరుగారిపోతుందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గతంలో త్రీఆర్ట్, ఏబీసీ పేరుతో ప్రవేశపెట్టిన కార్యక్రమాల్లో విద్యార్థుల సామర్థ్యాల పెంపునకు కృషి చేసింది. కానీ అధికారుల పర్యవేక్షణ లోపంతో ఆశించిన స్థాయిలో ఫలితాలు సాధించలేదు. దీంతో రెండేళ్ల పాటు కరోనాతో విద్యా వ్యవస్థ కాస్త కుంటు పడడంతో ఈ కార్యక్రమాలు కాస్త నీరుగారిపోయాయి. ఈ కార్యక్రమం ద్వారా విద్యలో వెనుబడిన విద్యార్థులను గుర్తించి, వారి పట్ల ప్రత్యేక దృష్టి సారించి, మంచి ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. తొలిమెట్టు పూర్తిస్థాయిలో విజయవంతం చేసేందుకు నిత్యం పర్యవేక్షణలో ఉండి, ఉపాధ్యాయులకు కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తే, ఆశించిన ఫలితాలు వస్తాయని పలువురు ఉపాధ్యాయులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏదిఏమైనా తొలిమెట్టు కార్యక్రమమైనా విజయవంతం కావాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## గ్రామాల్లో పత్తి దళారుల మోసాలు

(మొదటి పేజీ తరువాయి..)

కొనుగోలు చేసిన తర్వాత పత్తి తూకంలో వారి చేతివాటం చూపిస్తూ ఒక క్వింటాల్‌కు దాదాపు 15 నుండి 20 కిలోల వరకు కాంటా కొట్టి రైతులను మోసం చేస్తున్నారు.ఇప్పటికే తెగుళ్ళ వ్యాదితో అదిక వర్షాల కారణంగా అధిక పెట్టుబడులు పెట్టి రైతు పంటలు పండించారు.ఆరుగాలం కష్టపడి పండించిన తర్వాత పంటను అమ్ముకునేటపుడు దళారుల చేతిలో మోసపోవాల్సి వస్తుంది.ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో పట్టుబడులు పోనూ లేబర్ చార్జీలు కూడా రైతులకు వచ్చే పరిస్తితి కనబడడం లేదు.నడికూడ మండల పరిదిలో గ్రామాల్లో పక్క మండలాల నుండి దళారులు వచ్చి మార్కెట్ రేటు కంటే అదనపు రేటుతో ఎలాంటి ఖర్చులు లేకుండా రైతుల వద్ద కొనుగోలు చేస్తున్నారు.కాని ఒక క్వింటాలుకు 15 నుండి 20 కిలోల వరకు తూకాల్లో తేడాలు ఉంటున్నాయి.నడికూడ మండల కేంద్రంలో కొందరి రైతుల వద్ద కొనుగోలు చేయగా వారికి క్వింటాలుకు 20 కిలోల తేడా వచ్చింది వారు గమనించి నిలదీయగా తేడా వచ్చిన డబ్బులు చెల్లించినట్లు తెలుస్తుంది.ఇంత జరుగుతున్నా సంబందిత అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో దళారులు చెలరేగిపోతున్నారు.ఇలా దళారుల చేతిలో మోసపోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుకుంటున్నారు.

## అనుమతులు లేని బాంబులతో బ్లాసింగ్‌లు

(మొదటి పేజీ తరువాయి..)

కాని ఏలాంటి అనుమతులు లేవు కాబట్టె ఏలాంటి బోర్డు సూచికలు లేవు. కాని ఈ బ్లాసింగ్‌లు చేపట్టెవారికి ఏలాంటి భయం లేదు పట్టపగలే ప్రదాన రహదారి పక్కనే బాంబుల మోతలు మోగిస్తున్నా, చూసీ చూడనట్లుగానే ఉంటున్నారు అధికారులు. అసలు ఈ బ్టాసింగ్‌లకు అనుమతి అవసరమా? లేదా అనే అనుమానాలు కూడా ప్రజల నుండి వ్యక్తమవుతున్నాయి. ఎక్కడో ఇతర మండలాలో ఈ బ్లాసింగ్‌లు జరిగితే తమదాకా రాలేదని జిల్లా అధికారులు చెప్పుకోవచ్చు. కాని అలా కాకుండా జిల్లా కేంద్రం ఆపై జాతీయరహదారి పక్కనే గత నెల రోజులుగా బ్లాసింగ్‌లు చేస్తూ బాంబులమోతలు మోగిస్తున్నా ఎవరికీ వినపడటం లేదు. చుట్టుపక్కల ఇళ్లుకూడా ఉన్నాయి. నుండి కొరివి వైపు వెళ్లె ప్రదాన రహదారి పక్కనే ఈ బ్లాస్టింగ్‌లు జరగడం వలన ఏమైనా జరరాని ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారో చెప్పాల్సి ఉంది. పోలీస్, మైనింగ్, మున్సిపాల్టీకి పట్టదు. రాళ్లు బోళ్లు ఉన్నాయని చెప్పి తక్కువ రేటుకు భూమిని కోనుగోలు చేసి ఆ రాళ్లను బాంబులతో పిండిపిండి చేసి ఎక్కడా కూడా ఒక్క రాయి కూడా కనిపించకుండా పూర్తిగా చదును చేసి కోనుగోలు చేసేవారికి రాళ్లులేని స్థలంగానే చూపి భారిగా లాబాలు గడిస్తున్నారు. ప్లాట్లను కొనేవారికి రాళ్లుఉంటాయి కాని కనపడవు కిందబండలు పైన మట్టి పోసి ఉన్న ప్లాట్లను కొని ఎక్కువరేటు పెట్టి మోసపోతారు. అలానే ఎవరి అనుమతి లేకుండానే గుట్టలను బాంబులతో పేల్చి రియల్టర్స్ బారిగానే ఆదాయం పొందుతారు. అనుమతి లేని బ్లాస్టింగ్‌ల వల్ల ప్రభుత్వానికి ఆదాయం రాదు. ప్రాణ నష్టం జరిగితే కేసులు నమోదులు చేసి చేతులు దులుపుకుంటారు. బయ్యారం మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ప్రదానరహదారి పక్కన అనధికారంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ భూమిలో ఉన్న బండలను బాంబులతో పేల్చివేసిన సమయంలో బాంబులు పెట్టిన వ్యక్తే బాంబులు పేలడంతో చనిపోగా ఎవరిపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. అనుమతి లేకుండానే బాంబులు పెట్టి ఒకరి ప్రాణం తీశారు. ఈ సంఘటన రెండు సవత్సరాల క్రితం జరిగింది. కేసుకూడా పెట్టారోలేదో అనేది అనుమానమే. అనుమతులు ఉంటే ఏలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ముందస్తు సూచనలు ఉంటాయి. దీంతో ఎలాంటి ప్రాణనష్టం ఉండదు. అనుమతి లేకుండానే జాతీయరహదారి పక్కనే బ్లాసింగ్‌లు కొనసాగుతున్నా, పట్టించుకోక పోవడానికి గల కారణాలపై ప్రజలు పలురకాలుగా అభిప్రాయపడుతున్నారు.



## మినీ పత్తి మార్కెట్ యార్డ్ ఏర్పాట్లుపై పరిశీలన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలో పత్తి వ్యవసాయం చేస్తున్న రైతులు తమ పంటను అమ్ముకోవడానికి పత్తిమార్కెట్ యార్డ్ లేక సుదూర ప్రాంతాలకు దళారులను ఆశ్రయించి తీవ్రంగా నష్టపోతున్నారు. దీనిపై పత్తి కొనుగోళ్ళల్లో దళారులదే రాజ్యం అనే శీర్షికన ఈ నెల 3వ తేదీన ప్రభాతవార్తలో వచ్చిన కథనానికి స్పందించి మార్కెట్ కమిటీ ఉన్నతాధి కారులు ఆదేశాలతో భద్రాచలం మార్కెట్ కమిటీ అధి కారి సురేష్, పలువురు అధికారులు దుమ్ముగూడెం మండలంలో బుధవారం పర్యటించి మినీ పత్తిమార్కెట్‌యార్డ్ ఏర్పాట్లపై సాధ్య అసాధ్యాలను పరిశీలించారు. మండలంలోని లక్ష్మీనగరం గ్రామ సమీపంలో ఉన్న మండల కార్యాలయాల పక్కన మార్కెట్ కమిటీ గోడౌన్ పక్కన ఉన్న స్థలాన్ని పరి శీలించారు. అలాగే సీతారాంపురం గ్రామంలో ఒక ప్రైవేటు స్థలాన్ని కూడా పరిశీలించి పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయుటకు ఈ రెండు స్థలాల వివరాలను ఉన్నతాధికారులకు పంపి స్తామని, అలాగే భద్రాచలంలో ఉన్న పత్తిమార్కెట్ యార్డ్‌ను కూడా పునః రుద్ధరిస్తామని వారు రైతులకు తెలిపారు. మండలంలో పత్తి కొనుగోలులో దళారుల పాత్ర ఎక్కు వగా ఉందని, రైతులను వివిధ రకాలుగా మోసాలు చేస్తూ ఆర్థికంగా నష్టపరుస్తున్నారని, లైసెన్స్ లేని అదికారులను అరికట్టాలని ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు సోయం కామరాజు, మల్లుదొర, సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంద నాయకులు మార్కెట్ కమిటీ అదికారుల దృష్టికి తీసుకుని వెళ్ళారు. పత్తిపంట చేతికి అందివస్తున్న ఈ తరుణంలో మినీ పత్తికొ నుగోలు యార్డ్‌ను ఖచ్చితంగా దుమ్ముగూడెం మం డలంలో ఏర్పాటు చేసేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్తామని ఈ సందర్భంగా రైతులకు భద్రా చలం మార్కెట్ యార్డ్ అధికారులు హామీ ఇచ్చారు.

## కొత్త ఓటర్ల దరఖాస్తుల స్వీకరణ, చేర్పులు, మార్పులపై ప్రత్యేక డ్రైవ్

**-జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**



ఖమ్మం,నవంబర్ 9 ప్రభాతవార్త:

కొత్తగా ఓటర్లకు దరఖాస్తుల స్వీకరణ, పాత ఓటర్లకు చేర్పులు, మార్పులపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. బుధవారం అదనపు కలెక్టర్ ఎన్.మధుసూదన్‌తో కలిసి కలెక్టరేట్ ప్రజ్ఞా సమావేశ మందిరంలో పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎతో ప్రాముఖ్యత కలిగిందన్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ముసాయిదా ఓటర్ల జాబితాను బుధవారం ప్రచురించడం జరిగిందన్నారు. ఓటర్ల జాబితా అభ్యంతరాలపై నవంబర్ 9 నుంచి డిసెంబర్ 8వరకు స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన అర్హులైన వారు ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి ఫారం 6 ద్వారా, ఓటర్ల జాబితాలోని పేరు తొలగించడానికి ఫారం 7 ద్వారా, ఓటర్ల జాబితాలో తప్పులను సవరించుటకు ఒక పోలింగ్ కేంద్రం నుంచి రాష్ట్రంలోని మరో పోలింగ్ కేంద్రానికి బదిలీ చేసుకోవడానికి ఫారం 8 ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నవంబర్ 26,27 తేదీలలో ప్రత్యేక క్యాంపులు బీవోఓ పరిధిలో ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ ప్రత్యేక క్యాంపులో పోలింగ్ కేంద్రం అధికారులందరూ వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంటారని కలెక్టర్ వివరించారు. ఆయా తేదీలలో ఓటు నమోదు కోసం కొత్త దరఖాస్తులు గాని, ముసాయిదా ఓటరు జాబితాపై అభ్యంతరాలు గాని, సవరణలు గాని సంబంధిత పోలింగ్ అధికారికి నేరుగా ఇవ్వవచ్చని కలెక్టర్ చెప్పారు. ఇంటర్ సెకండియర్ చదువుతున్న విద్యార్థులు అందరూ ఓటు నమోదు చేసుకుంటే రానున్న ఎన్నికల వరకు వారికి ఓటు అర్హత వస్తుందని కలెక్టర్ తెఇపారు. ఖమ్మం-341, పాలేరు-289, మధిర-268, వైరా-252, సత్తుపల్లి-289 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని చెప్పారు. ఓటర్లు ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్.మధుసూదన్,ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## న్యాయసేవల విస్మృత ప్రచారానికే న్యాయ సేవల ప్రదర్శన

ఖమ్మం,నవంబర్ 9 ప్రభాతవార్త:

న్యాయ సేవాధికార సంస్థల ద్వారా ప్రజలకు అందుతున్న ఉచిత న్యాయ సేవల వివరాలను ప్రజలందరికీ తెలియచేసే ఉద్ధేశ్యంతో న్యాయ సేవల ప్రదర్శనను ఏర్పాటు చేసినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ జిల్లా అధ్యక్షులు డాక్టర్ టి. శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఉదయం న్యాయమూర్తి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక సర్ధార్ పటేల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన న్యాయ సేవల ప్రదర్శనను జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.. నవంబర్ 19,1995 నుంచి న్యాయ సేవల అధికరణ చట్టం అమల్లోకి వచ్చిందని, కాబట్టి ప్రతి సంవత్సరం నవంబరన 9న న్యాయ సేవల దినోత్సవం దేశ వ్యాప్తంగా జరుపుకుంటారని ఆయన తెలిపారు. ఉచిత న్యాయ సహాయం, లోక్ అదాలత్ నిర్వహణ,న్యాయ చైతన్య సదస్సుల ఏర్పాటు వంటి లక్ష్యాలతో ఏర్పాటయిన ఈ సంస్థల విధులు విస్తృతమై ప్రస్తుతం అనేక రకాల న్యాయ సేవలను అందిస్తున్నాయన్నారు. వరకట్నం,బ్రూణ హత్యలు, అవినీతి, బాల కార్మిక వ్యవస్థ తదితర అంశాలపై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అబ్దుల్ జావేద్ పాషా మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలన్నింటిని కలిపి జాతీయ న్యాయ సేవాధకార సంస్థ పది న్యాయ సేవల పథకాలను రూపొందించిందని, వీటన్నింటి వివరాలను కూడా ప్రదర్శనలో భాగం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో చైల్డ్‌లైన్ షీటీంలకు సంబంధించిన బ్యానర్లను ప్రదర్శించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ రామోజీ రమేష్, న్యాయ సేవ సంస్థ సభ్యుడు కడివెండి వేణుగోపాల్, ప్యానెల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం వరకు జరిగిన ప్రదర్శనను ప్రజలు, విద్యా సంస్థ విద్యార్థులు తదితరులు తిలకించారు. కంటి ఆసుపత్రి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మ్యాక్స్ విజన్ కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మంజూష,విక్రం సింగ్, నితిన్,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కేబుల్ బ్రిడ్జి పనులను పర్యవేక్షించిన కర్నాటి కృష్ణ

కార్పొరేషన్,నవంబర్ 9 ప్రభాతవార్త:

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని లకారం ట్యాంక్‌బండ్‌పై నిర్మించిన కేబుల్ బ్రిడ్జిని జూన్ 11న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆహ్వానం మేరకు రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రారంభించి నగర ప్రజలకు అంకితం చేశారు. ప్రతి నెల మూడు నెలలకు ఒకసారి ఇంజనీరింగ్ నిపుణుల పర్యవేక్షణలో ఈ బ్రిడ్జికి సర్వీసింగ్‌ను బెంగుళూరు నుండి శిక్షణ పొందిన వర్కర్స్ ఖమ్మం వచ్చి నిరంతరం బ్రిడ్జి రక్షణ కోసం అణువణువు పర్యవేక్షిస్తూ పనలు చక్క పరుస్తున్నారు. బుధవారం ఆరుగురు సిబ్బంది వచ్చి కేబుల్ బ్రిడ్జిని పరిశీలించారని కార్పొరేటర్ కర్నాటి కృష్ణ తెలిపారు. ఖమ్మం నగర ప్రజలు లకారం బ్రిడ్జిని నిర్భయంగా వినియోగించు కోవాలన్నారు. నగర మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, సరిపూడి రమాదేవి, ఆళ్ళ నీరీష, కార్పొరేషన్ అధికారుల పర్యవేక్షణలో ఉంటుందని తెలిపారు.



# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

## ఎంపీపీ మేకల స్వప్న

ఎల్కతుర్తి, నవంబర్ 9, ప్రభాతవార్త

మండలంలోని వివిధ గ్రామాల్లో కేశాపూర్ తిమ్మాపూర్ భావపేట్ సూరారం తదితర గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని సొసైటీ బ్యాంక్ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం రెండో విడతలో భాగంగా కేశవాపూర్ తిమ్మాపూర్ బావుపేట సూరారం గ్రామాల్లో సొసైటీ ఆధ్వర్యంలో సెంటర్లను ప్రారంభించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఇంద్రక్రాంతిలో అనగా ఐకేపీ సెంటర్లు కూడా సూరారంలో



ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల స్వప్న సర్పంచ్ ఈర. కృష్ణవేణి మహేందర్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి సింగిల్‌విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ వైస్ చైర్మన్ శేషగిరి వైస్ ఎంపీపీ నగేష్ సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షులు బూర్గుల రామారావు దాట్ల రాము చిట్టిబాబు కుర్ర సాంబమూర్తి బ్యాంక్ డైరెక్టర్లు ముప్పు మహేందర్ పోచయ్య కాయితాల శ్రీనివాస్ ఏడెల్లి సంధ్య రెడ్డి సమ్మక్క ఎంపీడీఓ సునిత ఏఓ రాజ్ కుమార్ ఏపీఎం రవీందర్‌తోపాటు నాయకులు మేకల బాబురావు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు టీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు వార్డు సభ్యుల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యుత్ చౌర్యానికి పాల్పడితే చట్టపరమైన చర్యలు

దుగ్గొండి, నవంబర్ 9, ప్రభాతవార్త

గృహ వినియోగదారులు విద్యుత్ చౌర్యానికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీజీఆర్ఎఫ్ చైర్మన్ సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రం సబ్‌స్టేషన్‌లో బుదవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేధిక జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గ్రామంలో విద్యుత్ మీటర్‌ను తప్పకుండా పెట్టుకోవాలన్నారు. విద్యుత్‌ను అక్రమంగా వాడితే క్రిమినెల్ కేసులు అవుతాయన్నారు. ప్రతి విద్యుత్ వినియోగ దారులు ప్రతి నెల బిల్లులు చెల్లించాలన్నారు. విద్యుత్ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించాలన్నారు. విద్యుత్ వినియోగదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. రైతుల వ్యవసాయ



బావులకు విద్యుత్‌ను అంతరాయం చేయ వద్దన్నారు. రైతుల పంటలకు నష్టం కలిగించే విధంగా చేయవద్దన్నారు. విద్యుత్ అధికారులు మానవత్వంతో పనిచేసి ప్రజలకు సేవలంది ంచాలన్నారు. మనం మారి ప్రజలను మార్చాలన్నారు. విద్యుత్ అధికారులు నియమ నిబంధనలతో పనులు చేయాలన్నారు. రైతులను ఇబ్బందులు పెట్టవద్దన్నారు. తిమ్మంపేట సర్పంచ్ మోడెం విద్యాసాగర్ గ్రామంలో రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఫోరం దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే గ్రామంలో సమస్యలు పరిష్కరించే విధంగా చేయాలన్నారు. అనంతరం చైర్మన్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఓడేటి తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్రల్ల బాబు, విద్యుత్ అధికారులు తిరుమల్ రావు, చరణ్‌రాజ్, నరేందర్, సదా నందం, మధుసుదన్‌రావు, చలపతిరావు, ఐలయ్య, సంజీవరావు, సురేష్‌కుమార్, రాం మ్మూరి, శ్రీధర్, రవళి, రాజు, రామకృష్ణ, మాధవరావు, పాశ, శ్రీనివాస్, మహబూబ్, తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాదారి నుంచి ప్రభుత్వ భూమిని కాపాడింది మీరే : జడ్పీచైర్మన్

### -పేదల గుడిసె స్థలాలను ఇప్పించండి : బాధితులు

భీమదేవరపల్లి, నవంబర్ 9, ప్రభాతవార్త



కబ్జా దారుల నుంచి ప్రభుత్వ భూమి కాపాడింది మీరే జడ్పీ చైర్మన్ సుధీర్ అన్నారు. బుధవారం కొత్తకొండ హరిత హోటల్ ప్రాంగణంలో ఇటీవల ప్రభుత్వ భూమిలో పేదల గుడిసెలను కూల్చివేతపై బాధితులు జడ్పీచైర్మన్ సుధీర్‌కు మా ఇంటి స్థలాలు మాకు ఇప్పించండి వినతిపత్రం ఇస్తూ ఈ సందర్భంలో బాధితులు కబ్జాదారులన ఉంచి ప్రభుత్వ భూమిని కాపాడినందుకు మాపై కేసు పెట్టడం అమానుషమని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయపరంగా మీ ఇంటి స్థలాలు ఇప్పించేందుకు మీతో పోరాడుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు జడ్పీటీసీ వంగ రవి ఎంపీపీ జక్కుల అనిత రమేష్ తదితర ప్రజాప్రతినిధులు బాధితులు పాల్గొన్నారు.

## సహకార సంఘంలో కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

### -అధ్యక్షులు గుజ్జల శ్యాం సుందర్ రావు

ఎల్కతుర్తి, నవంబర్ 9, ప్రభాతవార్త



మండల కేంద్రంలో ఉన్న ది గోపాల్‌పూర్ రైతుసేవ పరస్పర సహకార సంఘంలో రైతుల కోసం ప్రత్యేకంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని శ్యాంసుందర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే ధర రైతులకు చెల్లిస్తున్నామన్నారు. బుధవారం వ్యవసాయ అసిస్టెంట్ అధికారి తిరుపతి, చేతుల మీదుగా పాడి ప్రారంభోత్సవం జరిగిందన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు పంటను ఆరబెట్టి కాంటాకు వేయాలని ప్రభుత్వం చెల్లించే ధర రైతులకు అందిస్తున్నామని రైతులు పట్టా పాసుబుక్ బ్యాంక్ అకౌంట్ బుక్ ఆధార్ ఫోన్ నెం. ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గడ్డం లక్ష్మీనారాయణ, సంఘ పాలకవర్గ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నల్లబెల్లి, నవంబర్ 9, ప్రభాతవార్త

నల్లబెల్లి మండల కేంద్రంలోని రుద్రగూడెం గ్రామానికి చెందిన ఆకుల రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబానికి పలువురు నాయకులు 25 కేజీల బియ్యం, ఐదు కేజిల ఆయిల్, 2500 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కడియాల మనోహర్, పాషా, నూటెంకి శ్రీనివాస్, వక్కల శివ, వక్కల బాలరాజు, దూడం సరోజన



పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## సైబర్ నేరగాళ్ళ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### వరంగల్ ఏసిపి కల్కోట గిరికుమార్

వరంగల్ క్రైం నవంబర్9, ప్రభాతవార్త:



సైబర్ నేరగాళ్ళ పట్ల నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వరంగల్ ఏసిపి కల్కోట గిరికుమార్ అన్నారు. బుధవారం ఇంతెజార్ గంజ్ పోలీస్ స్టేషన్ పరిదిలో ఇన్స్‌పెక్టర్ డి.మల్లేష్ యాదవ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సైబర్ నేరాల సూచికలను, హెచ్చరించే గోడప్రతులను వరంగల్ ఏసిపి కల్కోట గిరికుమార్ ఆవిష్కరిరంచారు. ఈ సంధర్భంగా ఎసిపి మాట్లాడుతూ ఈ పోస్టర్లను నగరంలో రద్దీగా ఉండే జనసంచార ప్రదేశాల్లో, రైల్వే స్టేషన్లో, బస్టాండ్, మార్కెట్ ప్రాతాల్లో అతికించాలని సూచించారు. రోజురోజుకు నమాజంతో పాటు టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న తరుణంలో సైబర్ నేరాగాళ్లు కూడా కొత్తకొత్త విధానాల ద్వారా అమాయకులైన మోసాలకు గురి చేస్తున్నారని అన్నారు. స్థానిక స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, సామాజి సంఘాల నాయకుల సహాయంతో పోలీసులు విదులతోపాటు ప్రజలకు నేరాల పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంతెజార్ గంజ్ ఎస్సై శివ, గాలిబ్ షరీఫ్, సిబ్బంది రాంరెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సేవిస్తున్న ఇద్ధరు వ్యక్తుల పై కేసు నమోదు

### ఇంతే జార్ గంజ్ ఇన్సెపెక్టర్ డ్.మల్లెష్ యదవ్

వరంగల్ క్రైమ్ నవంబర్ 9ప్రభాతవార్త:

గంజాయి సేవిస్తున్న ఇద్ధరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఇంతే జార్ గంజ్ ఇన్సెపెక్టర్ డ్.మల్లెష్ యదవ్ తెలిపారు. ఈ సంధర్భంగా



ఏర్పాటు చేసిన పాత్రికేయిల సమావేశంలో సిఐ మాట్లాడుతూ నమ్మదగిన సమాచారం మేరకు వరంగల్ ఇంతే జార్ గంజ్ పోలీస్ స్టేషన్‌పరిధిలో వరంగల్ బస్టాండ్ కూరగాయల మార్కెట్ దగ్గర ప్రెటోలింగ్ చేస్తుండగా ఇద్ధరు వ్యక్తులు అనుమానస్పద స్థితిలోకనబడగా వారిని పట్టుకుని వారిని సోదా చేయగా వారి దగ్గర నుండి దాదాపు 30గ్రాముల ఎండు గంజాయి ప్యాకెట్లు త్రాగడానికి ఉంచుకున్నవి దొరికినవని అన్నారు. వారిని అదుపులోకి తీసుకుని విచారణ జరుపగా వారి యొక్క పేర్లు సకిని నీలేష్ అంబాల డానియల్ ఇద్ధరు బీజాపూర్‌కి చెందిన వారుగా తెలపారు. ఆ ఇద్దరినీ అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసామని, వారికి ఎక్కడి నుండి గంజాయి సరఫరా అవుతుందో అనే కోణంలో విచారం చెడుతున్నామని అన్నారు. ఈ సమావేశంలో ఎస్సై తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపిపి

నెక్కొండ, నవంబర్ 9, ప్రభాతవార్త



నెకొండ మండల కేంద్రానికి చెందిన కదురు సాంబయ్య, జగన్‌ల తల్లి కదురు సమ్మక్క అనారోగ్యంతో మృతిచెందగా ఆ కుటుంబ సభ్యులను మాజీ ఎంపిపి గటికి అజయ్‌కుమార్‌తో పాటు పలువురు నాయకులు పరా మర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట అంబాల రాంగోపాల్, బొమ్మరబోయిన రమేష్‌యాదవ్, మూసిని మాధవ్, దేవనబోయిన విజేందర్‌యాదవ్, గోపగాని శ్రీకాంత్, జనగాం సాయిలు పాల్గొన్నారు.

పరకాల వార్త

# ఓపెన్ టెన్త్ ఇంటర్ ప్రవేశాలకు నేడు చివరి అవకాశం

పరకాల, నవంబర్ 9, ప్రభాతవార్త

విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ స్టేట్ ఓపెన్ స్కూల్ ఆధ్వర్యంలో ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలను నేడు చివరి అవకాశం ఉందని ఇంటర్ విద్య ఆర్జెడి గోపాల్ తెలిపారు. ఈ మేరకు బుధవారం స్థానిక యస్వి జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ సిరికొండ శ్రీనివాసచారితో కలిసి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు మధ్యలో మానేసిన వారికి. మళ్ళీ చదువు కొనసాగించాలని అనుకుంటున్నా వారికి, గృహిణులకు, ఇతర వృత్తులు చేసే వారికి, ప్రజా ప్రతినిధులకు, వివిధ సంఘాల నాయకులకు, సామాజికంగా ఆర్థికంగా, వెనుకబడిన వర్గాల వారికి ఓపెన్



టెన్త్ అలాగే ఇంటర్లు ఒక సువర్ణ అవకాశమని తెలిపారు. ఓపెన్ టెన్త్‌లో పదవ తరగతికి వయస్సు 14 సంవత్సరాలు నిండి ఉండాలని, ఓపెన్ ఇంటర్‌కు పదవ తరగతి పూర్తి చేసి వయస్సు 15 సంవత్సరాలు నిండి ఉండాలని తెలిపారు. గతంలో ఇంటర్ ఫేయిల్ అయిన వారికి కూడా దీంట్లో అవకాశం కలదు అని పేర్కొన్నారు. ఈ ఓపెన్ స్కూల్ సర్టిఫికేట్లకు ప్రభుత్వ గుర్తింపు కూడా కలదని, దీనిలో అడ్మీషన్ పొందిన వారికి ప్రతి ఆదివారం, సెలవు రోజులలో తరగతులు ఉంటాయన్నారు. ఉచితంగా పాఠ్యపుస్తకాలు పంపిణీ కూడా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సిరికొండ అభితేజ, వైస్ ప్రిన్సిపాల్ శివాజీ, గణేష్, అధ్యాపకులు సతీష్, హబీబ్, శివకుమార్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి నీరు... మిషన్ భగీరథ తీరు వేరు...!

### రెండ్రోజులొస్తే... రెండ్రోజులు బంద్

పరకాల- ప్రభాతవార్త



పరకాల పురపాలక సంఘం పరిధిలో ఇంటింటికి నీరు... అన్న ప్రభుత్వం మాటలకు విరుద్ధంగా మిషన్ భగీరథ తాగునీటి సరఫరా తీరే వేరు... రెండ్రోజులు నల్లాల ద్వారా నీరు వదిలితే మరో రెండు రోజులు నీటి సరఫరా బంద్ అవుతుంది. దీంతో నీళ్ల లేక ప్రజలు బావులను ఆశ్రయించాల్సిన దీన పరిస్థితి నెలకొంది. అంతే కాకుండా నీటిని విడుదల చేసిన సమయంలో నిర్దిష్టమైన సమయపాలన పాటించకపోవడంతో ఆ నల్ల నీటిని నిలువ చేసుకునే ఆస్కారం లేకుండా పోతుంది. పరకాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే పరకాలలో వ్యవసాయాధారిత పనులకు వెళ్లే కుటుంబాలు ఎక్కువ, అలాగే ఉద్యోగ రీత్యా విధుల నిర్వాహణకు వెళ్లే వాళ్లు ఉన్నారు. ఒక్కొక్కసారి ఎవరు లేని సమయాల్లో విడుదల చేయడం ఆ నీరు వృధా అవుతుందని పలువురు జనం చెబుతున్నారు. ఏరియా వారిగా నిర్దిష్ట సమయంలో నల్లాలు వదిలే చర్యలు తీసుకుంటే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకొని నీటిని నిలువ చేసుకునే ఆస్కారం ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. పరకాల పురపాలక సంఘం కమీషనర్ గారూ.. జర ఆలోచించి చర్యలు తీసుకోండని స్థానికులు కోరుతున్నారు.

## సీతారాంపురంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

పరకాల, నవంబర్ 9, ప్రభాతవార్త



కార్తీక మాసాన్ని పురస్కరించుకొని బుధవారం పరకాల పురపాలక సంఘం విలీన గ్రామం సీతారాంపురంలో భక్తాంజనేయ స్వామి సన్నిధిలో అంగరంగ వైభవంగా సత్యనారాయణస్వామి వ్రతాలు జరుపుకున్నారు. ముందుగా భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకొని అనంతరం దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతాలు చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్తీక మాసంలో పౌర్ణమి మరుసటి రోజు అంజనేయ స్వామి ఆలయంలో వ్రతాలు చేసుకోవడం శ్రేష్టమని ఆయురారోగ్యాలతో ఉంటారని అన్నారు. ఈ మాసంలో ఎవరైనా వ్రతాన్ని చేసుకోవచ్చని అన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటి తగు జాగ్రత్తలు తీసుకున్నారు. కార్తీక పౌర్ణమి రోజు సత్యనారాయణస్వామి వ్రతం చేసుకోవడం ఎంతో పుణ్యమని వ్రత కార్యక్రమాలు ముగించుకొని తీర్థప్రసాదాలు భక్తులందరికి అందజేశారు. పండితులు కొలనుపాక భాస్కర్‌స్వామి గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## ఎంసిపిఐ(యు) జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

### - జాతీయ మహాసభల గోడపత్రుల ఆవిష్కరణ

### -జిల్లా కమిటీ సభ్యులు అరుణ్‌నాయక్

రాయపర్తి, నవంబర్ 9, ప్రభాతవార్త




ఈ నెల 12, 13, 14, 15వ తేదిలలో బీహార్ రాష్ట్రంలోని ముజఫ్ఫార్‌పూర్‌లో నిర్వహించే ఎంసిపిఐయు ఐదవ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఎంసిపిఐయు జిల్లా పార్టీ నాయకులు గుగులోతు అరుణ్‌నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని సన్నూరు గ్రామంలో మహాసభల పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావము నుండి పాలక పార్టీలతో గానీ బూర్జువా పార్టీలతో ఎలాంటి పొత్తు పెట్టుకోకుండా నిక్కచ్చిగా అనేక ప్రజా పోరాటాలు చేస్తున్న ఏకైక పార్టీ ఎంసిపిఐయు పార్టీ అన్నారు. 1984 తెలంగాణ రాష్ట్రంలో వరంగల్ జిల్లా నర్సంపేట ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్, భీంరెడ్డి నర్సింహరెడ్డిల నాయకత్వంలో ఎంసీపీగా ఆవిర్భవించి వివిధ రాష్ట్రాల నిర్మాణము చేసుకొని ఎంసిపిఐగా ఐదవ జాతీయ మహాసభలు జరుపుకొని కమ్యూనిస్టుల ఐక్యతను కోరుకుంటూ నేడు ఎంసిపిఐ(యు) ఐదవ మహా ఆసభలు జరుపుకోబోతున్నామన్నారు. ఈ మహాసభలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గుగులోతు లకుపతి, గుగులోతు రమేష్, ఆరెల్లి ఎల్లయ్య, వెంకన్న, గుగులోతు భద్రు, రాములు, భీమానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులు ఐక్యతతో పోరాడాలి

పర్వతగిరి, నవంబర్ 9, ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు నానాటికి పేరుకుపోతున్నాయే తప్ప సమస్యలు పరిష్కారం కావడం లేదని గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ యూనియన్ (సిఐటియు) మండల అధ్యక్షుడు నకిరేకంటి రామచందర్ అన్నారు. పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వచ్చే నెలసరి జీతం కూడా టైముకు రాక నానా ఇబ్బందులు పడవలసి వస్తుందని గ్రామాభివృద్ధి కొరకు మాత్రం కార్మిక సిబ్బంది ముందు వరసలో ఉంటారు కానీ కార్మికుల సమస్యలు మాత్రం గాలికి వదిలేస్తున్నారని పంచాయతీ సిబ్బందిని సమస్యల నిలయంగా మారుస్తున్నారని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తమ విజ్ఞప్తులను దృష్టిలో పెట్టుకొని తమకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నిరంతరం పనిచేస్తున్న కూడా కనీసం సెలవులు దొరకలేని పరిస్థితి కార్మికులకు ఏర్పడుతుందని దాని ద్వారా పని ఒత్తిడి తీవ్రంగా ఉంటుందని అన్నారు. అనంతరం గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ఒగ్గు యాకయ్య, ఉపాధ్యక్షులుగా ఎల్తూరు మంజుల, ప్రధాన కార్యదర్శిగా చేదల వెంకన్న, కోశాధికారిగా కొండేటి వెంకటసాయిలు, సహాయ కార్యదర్శిగా దొంతమాల రామచంద్రు, కమిటీ సభ్యులుగా ఆకుల కుమార్, ఒగ్గు సుగుణమ్మ, కొండేటి లక్ష్మీ, పసులాది సావిత్రమ్మ, బానోతు రంగమ్మ, గూడెల్లి కొమురమ్మ, పసునూరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ జర్నలిస్టు మిత్రున్ని కోల్పోయాం

### టియూడబ్ల్యూజే(ఐజెయు) నేతలు

### జర్నలిస్ట్ ధార్న కమలాకర్ మృతిపట్ల సంతాపం

పరకాల, నవంబర్ 9, ప్రభాతవార్త

జర్నలిస్ట్ దార్న కమలాకర్ మృతితో ఆత్మీయున్ని కోల్పోయామని పరకాల డివిజన్ టియుడబ్ల్యూజే(ఐజేయు) నేతలు అన్నారు. బుధవారం పరకాల పట్టణానికి చెందిన ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్ట్ కర్నాకర్ మృతిపట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఆయన భౌతిక కాయాన్ని వ్యక్తం చేసి నివాళ్లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆత్మీయ మిత్రున్ని కోల్పోయామని కన్నీటి పర్యాంతం అయ్యారు. కమలాకర్ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరారు. కాగా, మంగళవారం తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తడంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. కమలాకర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా పరకాల డివిజన్ జర్నలిస్టులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు నేరెళ్ల పరుశురామ్, బచ్చు పురుషోత్తం, చొల్లేటి సునేందర్, కత్తి రాజు, బోజా శ్రీనివాస్‌రెడ్డి, అల్లే రామారావు, బాలరాజు, నాగగాని రమేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ హాస్టళ్ల సమస్యలను పరిష్కరించాలి

పర్వతగిరి, నవంబర్ 9, ప్రభాతవార్త



సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరం చాలని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ అన్నారు. పర్వతగిరి మండలంలోని ఉన్నటువంటి ఎస్సీ, బీసీ హాస్టళ్లను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజన నిర్వాహణ కొనసాగడం లేదన్నారు. వారానికి మూడు సార్లు గుడ్లు ఇవ్వాల్సింది పోయి రెండు సార్లు మాత్రమే ఇస్తున్నారన్నారు. భోజనం కూడా విద్యార్థులకు సరిగ్గా పెట్టడం లేదని, విద్యార్థులు అర్థ ఆకలితో అలమటిస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే హాస్టళ్ల నిర్వాహణను పరిశీలించి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, అనిల్, రాజ్‌కుమార్, అశోక్, తరుణ్, సురేష్, సాగర్, మధు, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎంపిపి

రాయపర్తి, నవంబర్ 9, ప్రభాతవార్త



మండలంలోని మురహన్‌పల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు బావురెడ్డి మాతృమూర్తి యశోదమ్మ అనారోగ్యంతో మరణించగా వారి ప్రార్థీవ దేహానికి నివాళ్లర్పించి కుటుంబ సభ్యులను ఎంపిపి జినుగు అనిమిరెడ్డి పరామర్శించారు. తెరాస మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, స్థానిక సర్పంచ్ సూదుల దేవేందర్, ఎంపిటిసి బిజ్జల సంధ్య, సోమన్న, పార్టీ ముఖ్య నాయకులు రత్నాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల అక్రమణ కాకుండా పకడ్బంధీ చర్యలు చేపట్టాలి

## ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్‌భాస్కర్

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

ప్రభుత్వ భూముల అక్రమణ కాకుండా పకడ్భందీ చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వ చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్ తెలిపారు. బుదవారం సుబేదారిలో వికలాంగుల వసతి గృహాన్ని జిల్లా అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గత కొన్ని రోజుల క్రితం అక్రమణకు గురైన స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించి,అ ట్టి స్థలాన్ని వికలాంగుల పరిరక్షించే విధంగా వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట చర్యలు తీసుకోవాలని అధి కారులకు సూచించారు. ఈ స్థలం 2008లో పంచారయి భూమిని వికలాంగుల కోసం 30 గుంటలు కేటాయించి 6070మంది దివ్యాంగులకు వసతి కల్పించడం జరిగిందన్నారు. గత వారం వికలాంగులకు కేటాయించిన స్థలాన్ని ఆక్రమణఖు గురైన విషయం తెలుసుకొని కలెక్టర్, మున్సి పల్, కమీషనర్, రెవిన్యూ అధికారులతో అప్రమత్తం చేసి ఆక్రమణలను తొలగించడం జరిగిందన్నారు. వికలాంగులకు కేటాయించిన స్థలంలో వారికి అవసరమున్న పరికరాలతో కూడిన పార్కును ఏర్పాటు చేస్తామన్నారు. వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో మాట్లాడి ఉపాధి కల్పించే విధంగా ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు రుణవిమోచన కమీషన్ చైర్మన్ నాగుర్ల వెంకన్న, జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి సబిత, తదితరులు పాల్గొన్నారు.





# భద్రకాళి, వడ్డేపెల్లి చెరువుల్లో చేపల పెంచవచ్చు, పట్టుకోవచ్చు

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

రాష్ట్రంలోని చెరువుల్లో చేప పిల్లల పంపిణి ద్వారా ప్రభుత్వం నీలి విప్లవం సృష్టిందని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. నేడు కలెక్టర్ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ హనుమంతుతో భద్రకాళి, వడ్డెపెల్లి చెరువుల్లో ప్రభుత్వ చేపల పెంపకం, పట్టుకోవడానికి అనుమతి ఇస్తున్నట్లు ప్రకటించారు. అందుకు సంబంధించిన అనుమతి పత్రాలను ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ సమక్షంలో వడ్డెపల్లి, మచిలిబజార్, మత్స్యకార సహకార సంఘాలకు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. గతంలో భద్రకాళి, వడ్డెపెల్లి చెరువుల్లో చేపలను పెంచుకొని, పట్టుకొని అమ్ముకునేందుకు అనుమతి ఉండేదని కాని నగరానికి త్రాగునీటి సరఫరా చేయాలనే కారణంతో ఈ రెండు చెరువులలో చేపల పెంపకాన్ని ప్రభుత్వం రద్దు చేయడం జరిగిందని మత్స్యకారులు కలెక్టర్‌కు వివరించారు. అలా చేయడం వలన మత్స్యకారులు అనేక మంది ఉపాధిని కోల్పోవడం జరిగిందని వారు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సంరద్భంగా చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడ్డాక మత స్యకారులకు చేయూతనిస్తూ చెరువుల్లో, కుంటల్లో ఉచిత చేప పిల్లలను పంపిణి చేయడం అలాగే వారి వ్యాపారం కోసం వాహనాలను కూడా సబ్సిడీతో అందించం జరుగుతుందని ఆయన అన్నారు. వడెడ్పల్లి మచిలిబజార్ మత్స్య సహకార సంఘాలు గత కొన్ని సంవత్సరాలుగా ఈ రెండు చెరువుల్లో చేపల పెంపకం, పట్టుకోవడాన్ని అనుమతించాలని కోరడం జరుగుతుందన్నారు. ఇట్టి విషయాన్ని అధికారులకు వివరించి అనుమతిని ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం రెండు సంఘాల అధ్యక్షులకు, సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 60వ డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్, తెరాస నాయకులు పులి రజినీకాంత్, కేశబోయిన శ్రావణ్, పులి మధు తదితరులు పాల్గొన్నారు.



# దేశానికి ప్రమాధకరంగా మారుతున్న మతోన్మాద ఫాసిజం

నర్సంపేట, నవంబర్ 9, ప్రభాతవార్త

దేశంలో నరేంద్రమోడి ప్రభుత్వం, సంఘ పరివార్ శక్తులు అనుసరిస్తున్న హిందు మతోన్మాధ ఫాసిస్టు చర్యల వల్ల దళిత గిరిజన అట్టడుగు వర్గాల ప్రజల భవిష్యత్తు, దేశ లౌకిక వ్యవస్థ ప్రమాదంలో పాడుతున్నదని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అన్నారు. బుధవారం నర్సంపేటలోని వాసవి కళ్యాణ మండపంలో సీపీఐ(ఎంఎల్) ప్రజాపంధా ఆధ్వర్యంలో భూమి, భుక్తి, సామ్రాజ్యవాద భూస్వామ్య పెట్టుబడిదారుల దోపిడి నుండి ముక్తి కోసం భారత విప్లవోద్యమంలో అమరులైన వీరులను స్మరిస్తూ అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారన్నారు. కేంద్రంలో మోడి ప్రభుత్వం, రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వాలు కార్పొరేట్ పెట్టుబడిదారీ వర్గాల చేతిలో కీలుబొమ్మలుగా మారి ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నరేంద్రమోడి అధికారంలోకి వచ్చినప్పటి నుండి దేశంలోని దళిత గిరిజన ముస్లిం మైనారిటీ అట్టడుగు వర్గాలపై అఘాయిత్యాలు, దాడులు, హత్యలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలోని హిందు మతోన్మాద సంస్థలను పెంచి పోసిస్తూ ప్రజల మధ్య కుల, మత వైశ్యామ్యాలు రెచ్చగొడుగూ రాజకీయాధికారిన్ని సుస్థిరం చేసుకునే కుట్రలు చేయడం దుర్మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) ప్రజాతంధా రాష్ట్ర నాయకులు రాయల చంద్రశేఖర్, పరికి రత్నం, లావుద్య రాజు, చిర్ర సూరి, పసునూరి రాజు, గొర్రె ప్రదీప్, దార లింగయ్య, సాంబన్న, మల్లేష్, షేక్ సిద్రామాన్ తదితరులు పాల్గొన్నారు.



# మోటర్ల దొంగ అరెస్టు

ఖానాపురం, నవంబర్ 9, ప్రభాతవార్త

మండలంలోని ధర్మరావుపేట గ్రామంలో ఇటీవల మోటర్ల దొంగతనం జరగగా వారిని బుదవారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం ధర్మరావుపేట గ్రామం బాలుతండాకు చెందిన గుగులోతు చక్రు బానోతు నాగ, బానోతు హుస్సేన్‌లను శనివారం మధ్యాహ్నం పెట్రోలింగ్ చేస్తుండగా అనుమానస్పందంగా వ్యవహరించడంతో వారిని పట్టుకొని విచారించగా ధర్మరావుపేట గ్రామ శివారు పడాలమర్రి వద్ద చోరికి గురైన మోటర్‌ను తామే దొంగలించామని ఒప్పుకోవడంతో వారిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



# చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే దొంతి

నెక్కొండ, నవంబర్ 9, ప్రభాతవార్త

మండలంలోని అమీన్‌పేట గ్రామంలో గుర్రం శ్రీధర్‌రావు అనిత దంపతుల కుమార్తె రుచిత నూతన వస్త్ర పుష్పలంకరణ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన చీఫ్‌విప్

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్లలకు సంబంధించిన ప్రజల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ కలెక్టర్ రాజీవ్‌గాంధీ దృష్టికి తీసుకెళ్లారు. సంబంధిత సమస్యలను పరిష్కరించి ప్రజలకు మరింత సులువైన పరిసరాలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలు డివిజన్ల సంబంధించిన సమస్యలు, ప్రజల సాదారణ సమస్యలను కలెక్టర్‌కు చీఫ్‌విప్ తెలిపారు.

# రైతులకు న్యాయం జరిగేలా చూడాలంటూ ఎమ్మెల్యేకు వినతి

చెన్నారావుపేట, నవంబర్ 9, ప్రభాతవార్త

వరి పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా చూడాలని పలువురు రైతులు బుదవారం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి విన్నవించుకున్నారు. మండలంలోని ఎల్లాయిగూడెం, పదహారుచింత్, చెరువుకొమ్ముతండా, బోడమాణిక్యతండా గ్రామాలకు చెందిన రైతులు రాజాగోల్డ్ వరి విత్తనాలతో తీవ్రంగా నష్టపోయిన విషయం తెలిసిందే. దీనిపై వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలు విచారణ చేపట్టి నష్టం వాటిల్లిందన్నారు. చెప్పారన్నారు. దీనిపై రైతులకు పరిహారం ఇస్తామని చెప్పిన విత్తన నిర్వాహకులు పత్తా లేకుండా పోయారన్నారు. దీంతో పంటలను నమ్ముకున్న రైతులు ఆశించిన స్థాయిలో దిగుబడి లేక అప్పుల ఊబిలో కూరుకుపోయారన్నారు. దీనిపై శాసన సభ్యులు స్పందించి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు వేడుకున్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో రైతులు బోడ రవినాయక్, మోహన్, నర్సింహా, రమేష్, రాజు, సార్య, బాబు, ఈర్య, తదితరులు ఉన్నారు.

# పార్ట్‌టైమ్ స్వీపర్ల జిల్లా అధ్యక్షునిగా లాల్ నాయక్

స్టేషన్ ఘనపూర్, నవంబర్ 9, ప్రభాతవార్త



పార్ట్‌టైమ్ స్వీపర్ల జనగామ జిల్లా అధ్యక్షునిగా గుగులోతు లాల్‌నాయక్ బుదవారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలని జీతాలతో తమ కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. పార్ట్‌టైమ్ స్వీపర్లలను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 5200 నుంచి 22000 వేలకు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో మొత్తంలో 60మంది పార్ట్‌టైమ్ స్వీపర్లు ఉన్నారని వారి వారి విదా ్యర్హతను స్కేలు ఇవ్వాలని ఆయన కోరారు. తన మీద నమ్మకంతో తనకు ఈ బాధ్యతలు అప్పగించిన తోటి స్వీపర్లకు లాల్‌నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

లింగాల ఘనపూర్, నవంబర్ 9, ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదాల నివారణకు లింగాల ఘనపూర్ పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా బుదవారం నెల్లుట్ల ఓవర్ బ్రిడ్జ్ వద్ద ఇరువైపులా రోడ్డు చెడిపోయి వాహనదారులకు ప్రమాధకరంగా మారడంతో స్టేషన్ ఘనపూర్ పీసీడీ డీ.రఘుచందర్ ఎస్ఐ లింగాల ఘనపూర్ ప్రవీణ్‌లు నేషనల్ హైవే అథారిటీ వారితో మాట్లాడి రోడ్డుకు ఇరువైపులా మూలమలుపులపై రిపేర్లు చేయించారు.




## రైతులను మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోండి

చెన్నారావుపేట, నవంబర్ 9, ప్రభాతవార్త

కల్తీ విత్తనాలు అమ్మి రైతులను మోసం చేసిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ మండల పార్టీ అద్యక్షులు భూక్యగోపాల్‌నాయక్ అన్నారు. ఎల్లాయిగూడెం, చెరువుకొమ్ముతండా, పదహారుచింత్, బోడమాణిక్యతండా గ్రామాల్లోని గిరిజన రైతులు రాజాగోల్డ్ వరి విత్తనాలు సాగు చేయగా పంటలు పాడైపోయిన విషయం తెలిసిందే. ఈ సంఘటనను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విత్తన కంపెని యజమానులు మాయమాటలు చెప్పి రైతులను మోసం చేస్తున్నారన్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించి రైతులకు అండగా నిలువాలన్నారు. అంతేగాక రైతులకు పరిహారం ఇవ్వని విత్తన కంపెనీల షాపుల లైసెన్స్‌లను రద్దు చేసి వారిపై క్రిమినెల్ కేసులు నమోదు చేయాలన్నారు. లేని పక్షంలో రైతులకు అండగా నిలిచి ధర్నా రాస్తారోకోలు చేపడుతామని పేర్కొన్నారు.

## మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నర్సంపేట, నవంబర్ 9, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణానికి చెందిన ఆకారపు చంద్రయ్య, నాగెల్లి చిన్న సమ్మయ్య, గాండ్లోజు వీరయ్య అనారోగ్యంతో మృతిచెందగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి వారి భౌతికకాయాన్ని సందర్శించి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజిని కిషన్, పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, ఆయా అవార్డుల కౌన్సిలర్స్, బ ఇఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన గోగుల

నర్సంపేట, నవంబర్ 9, ప్రభాతవార్త



గురిజా యూత్ సభ్యుడు డ్యాక రాజశేఖర్ తల్లి డ్యాక రజిత అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న బిజెపి నియోజకవర్గ నాయకులు డా.గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి ప్రార్ధీవ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల బిజెపి అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, గ్రామ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు మాడల్ స్కూల్ విద్యార్థి

చెన్నారావుపేట, నవంబర్ 9, ప్రభాతవార్త



మండలంలోని అమీనాబాద్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల మోడల్ పాఠశాలలో విద్యార్థి దారావత్ రాజ్‌కుమార్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి తెలిపారు. ఇటీవలే మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో జరిగిన రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో పాల్గొని విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. ప్రతిభను గుర్తించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందన్నారు. త్వరలోనే మధ్యప్రదేశ్‌లో జరిగే 41వ జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో పాల్గొనడం జరుగుతుందన్నారు. జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థినిని వైస్ ప్రిన్సిపాల్ శేఖర్, వ్యాయామ ఉపాధ్యాయుడు రమేష్‌తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

# గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలి

## మండల సభలో ఎమ్మెల్యే పెద్ది

చెన్నారావుపేట, నవంబర్ 9, ప్రభాతవార్త



గ్రామాల సర్వతోముఖాభివృద్ధి కోసం అవసరమైన నిధులు మంజూరి అయ్యేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. చెన్నారావుపేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి బాదావత్ విజేందర్ అధ్యక్షతన బుదవారం ఏర్పాటు చేశారు. ఇందులో పాల్గొన్న ఎమ్మెల్యే పలు శాఖలతో సమీక్ష కొనసాగించారు. ప్రస్తుతం వాతావరణంలో అనుకూల, ప్రతికూల మార్పులు వస్తున్నాయన్నారు. వీటి మూలంగా పంటలు ఆశించిన స్థాయిలో లేవన్నారు. ఇందుకోసం రైతులు హైడెన్‌సిటి కాటన్ సాగు ఎంతో మంచిదన్నారు. దీనిపై ముఖ్యమంత్రి కేసిఆర్ సూచనతో శాసన సభ్యులు, మంత్రులతో కలిసి దేశాల్లో పర్యటించడం జరిగిందన్నారు. ఈ పంట సాగు మూలంగా తక్కువ కాలంలో కొద్దిపాటి పెట్టుబడితో తగిన లాభాలు వస్తాయన్నారు. ఇందుకు వ్యవసాయాధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే రెవిన్యూశాఖ సమీక్షలో రైతుల సంక్షేమానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. మండల కేంద్రానికి ఐదు కిలో మీటర్ల వెలుపల గల గ్రామాల్లోని అసైన్డ్ భూముల్లో పట్టాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అలాగే నూతనంగా ఏర్పడిన గ్రామాల్లో రేషన్ షాపులను అందుబాటులోకి వచ్చేలా చూస్తామన్నారు. అలాగే వైద్య ఆరోగ్యశాఖ సమీక్షలో పల్లె దావఖానలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మండలంలో ఆరోగ్య ఉప కేంద్రాలకు పక్కా భవనాలు మంజూరి చేశామని అట్టి పనులు వేగవంతం చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన్నారు. అలాగే ఆసుపత్రి అభివృద్ధి, మరమ్మత్తుల కోసం ప్రభుత్వం రూ.8.50లక్షలు మంజూరి చేసిందన్నారు. త్వరలోనే నూతన ఆరోగ్య ఉపకేంద్రాలు మంజూరి అయ్యేలా చూస్తామన్నారు. అలాగే సాగు నీటి పారుదల సమీక్షలో మిషన్‌భగీరథ నీళ్ల అన్ని గ్రామాలకు పూర్తి స్థాయిలో అందించాలన్నారు. నిలిచిపోయిన పనులను మరొకరితో చేయించి పనులు జరిగేలా చూడాలన్నారు. రోడ్డు పాడైనందున సైడు కాల్వలు లేనందున వృదా నీటితో రోడ్లన్ని దెబ్బతిన్నాయన్నారు. కాగా పంచాయతీరాజ్ సమీక్షలో నూతనంగా మండలంలో రోడ్ల నిర్మాణం చేపడుతామన్నారు. చెన్నారావుపేట నుండి ఉప్పరపల్లి మీదుగా జీడిగడ్డతండా వరకు, పాపయ్యపేట మార్గాల్లో తక్షణమే రోడ్ల మరమ్మత్తు చేపడుతామన్నారు. వీటితో పాటే మండల కేంద్రంలో రోడ్ల విస్తరణ, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు కోసం రూపాయలు 2కోట్ల 60లక్షలు మంజూరి అయినందున త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయన్నారు. వీటితో పాటే నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీలకు పక్కా భవనాలు, ఆరోగ్య ఉపకేంద్రాలు మంజూరి చేస్తామన్నారు. విద్యుత్ శాఖ సమీక్షలో మీటర్ల ఏర్పాటు విద్యాత్ సరఫరా వంటి అంశాలపై ఎమ్మెల్యే చర్చించారు. రానున్న రోజుల్లో మరిన్ని ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాగా లింగాపురంలో సీసీ రోడ్డు నిర్మాణంతో పాటు ఇతర పక్కా భవనాలు ఏర్పాటు చేయాలని ఎంపిటిసి పసునూటి రమేష్, సర్పంచ్ తప్పెట రమేష్‌లు పేర్కొన్నారు. అలాగే మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ కోసం నిధులు వెచ్చించాలని అలాగే. గ్రామపంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు నేటికి విడుదల కాక సర్పంచ్‌లు ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుండె మల్లయ్య, ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అలాగే అమీనాబాద్ గ్రామంలో అంగన్‌వాడీ టీచర్ ఆయా పోస్టుకు అర్హురాలైన నిరుపేద మహిళకు అందివ్వాలని సర్పంచ్ సిద్దెన రమేష్ సభ దృష్టికి తీసుకొచ్చారు. జల్లి నుండి సూర్యపేటతండా వరకు బీటీ రోడ్డు నిర్మించాలని సర్పంచ్ దారావత్ కిషన్ పేర్కొన్నారు. అలాగే పాపయ్యపేట గ్రామంలో మిషన్‌భగీరథ నీళ్ల పూర్తి స్థాయిలో రావడం లేదని సర్పంచ్ ఉప్పరి లక్ష్మి పేర్కొంది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పత్తినాయక్, ఇన్‌చార్జి ఎంపిడివో ప్రకాష్, డిప్యూటి తహసీల్దార్ మధుసుదన్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి తో పాటు వివిధ శాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ధీమా రైతు భీమా

నర్సంపేట, నవంబర్ 9, ప్రభాతవార్త



బాదిత కుటుంబానికి ధీమా రైతు భీమా అని ఎమ్మెల్యే అన్నారు.ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా నర్సంపేట నియోజక వర్గానికి చెందిన 47 మంది బాధిత కుటుంబాలకు 5 లక్షల చొప్పున మొత్తం 2 కోట్ల 35 లక్షల రూపాయాల విలువ గల రైతు భీమా చెక్కులను బుధవారం నర్సంపేట క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో ఇప్పటివరకు మృతి చెందిన 785 మంది బాధిత రైతు కుటుంబాలకు 39 కోట్ల 25 లక్షల రూపాయల విలువగల రైతు భీమా చెక్కులను అందించడం జరిగింది.అకాలంగా మృత్యువాత చెందిన రైతు కుటుంబానికి,ఆర్థిక భరోసా నిచ్చి అండగా నిలిచే అద్భుతమైన పథకం రైతు భీమా.దేశంలో ఎక్కడ లేని విధంగా,కష్ట కాలంలో రైతు కుటుంబాన్ని ఆదుకొని,అక్కున చేర్చుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం ఉచిత కరెంట్,పెట్టుబడి సాయంతో పాటు రైతు భీమా చెక్కు ద్వారా రైతు మరణించిన కొద్ది రోజుల్లోనే వారి కుటుంబానికి 5 లక్షల రూపాయల విలువ గల చెక్కును వ్యవసాయ శాఖ ద్వారా అందజేస్తూ,అండగా నిలుస్తున్న ప్రభుత్వంగా మనమంతా గర్వించాలి.ఆర్థికంగా వెనుకబడిన ప్రతి కుటుంబాన్ని ఏదో ఒక సంక్షేమ పథకం రూపంలో వారికి లబ్ధి చేకూర్చే విదంగా పాలన సాగుతుంది.వెనుకబడిన వ్యవసాయన్ని గాడిలో పెట్టిన ఘనత కేసీఆర్ గారిది.సాగునీటి రంగాన్ని ఆధునీకరించి రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందే విదంగా కృషి చేస్తున్న ఉద్యమ రథసారథి కేసీఆర్ సారథ్యంలో మరింత ధీటుగా అన్ని విధాల మానవ జీవన ప్రమాణం మెరుగుపడే విధంగా పాలన సాగడం అభినందనీయం.ఇదే ఉత్సాహంతో,సకల జనుల ఆశీస్సులతో ఆదర్శవంతమైన ప్రభుత్వంగా నిలిచేందుకు మరింత కృషి చేస్తామనీ తెలియజేస్తూ,వ్యవసాయ శాఖ వారి కృషితో నర్సంపేట నియోజకవర్గ రైతాంగం వ్యవసాయాధారిత ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు సక్రమంగా జరుగుతున్న సందర్భంగా వారిని అభినందిస్తూ,ఇదే స్ఫూర్తితో పని చేయాలని వ్యవసాయ శాఖ వారిని కోరుతున్నాం. నర స్ంపేట నియోజకవర్గ ఎంపీపీలు, జడ్పీటీసీలు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, రైతు సమన్వయ సమితి బాధ్యులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు కుటుంబానికి చెక్కు పంపిణి

చెన్నారావుపేట, నవంబర్ 9, ప్రభాతవార్త

బాదిత రైతు కుటుంబానికి బీమా చెక్కును టిఆర్ఎస్ నాయకులు బుదవారం పంపిణి చేశారు. మండలంలోని చెరువుకొమ్ముతండా గ్రామానికి చెందిన భూక్య రామ్‌రెడ్డి అనే గిరిజన రైతు గత కొద్ది నేలల క్రితం అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు ఆ రైతు కుటుంబానికి ప్రభుత్వం నుండి రైతు బీమా ద్వారా రూపాయలు ఐదు లక్షలు మంజూరి అయ్యాయి. అట్టి చెక్కును మండల వ్యవసాయాధికారి కర్పూరపు అనిల్ కుమార్‌తో కలిసి టిఆర్ఎస్ మండల నాయకుడు బోడ భద్రునాయక్ అందించారు. ప్రభుత్వం నుండి బీమా చెక్కు రావడం పట్ల మృతుడి భార్య శాంతమ్మ సంతోషించి



ప్రభుత్వానికి కృతజ్ఞత తెలిపింది. వీరి వెంట భూక్య గోపి తదితరులు ఉన్నారు.

# దివ్యాంగులు అన్ని రంగాల్లో ముందుండాలి

## ఐఈ కో ఆర్డినేటర్ సాంబయ్య

*ములుగు, నవంబర్ 9, ప్రభాతవార్త :*

దివ్యాంగులు అన్ని రంగాల్లో ముందుండాలని ఐఈ కో ఆర్డినేటర్ గుల్లపల్లి సాంబయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ, సమగ్ర శిక్ష తెలంగాణ ఆధ్వర్యంలో ములుగు జిల్లాలో చదువుకుంటున్న దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిభిరం ఎంఈఓ శ్రీనివాస్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థుల కోసం ప్రభుత్వం అందిస్తున్న సేవలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. క్వాలిటీ కో ఆర్డినేటరన బద్ధం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కదలలేని విద్యార్థుల కోసం ఇంటి వద్దనే విద్య ఎస్కార్ట్ అలవెన్స్, ట్రాన్స్ పోర్ట్ అలవెన్సు, ఉపకరణాల పంపిణీ, మైనర్ సర్జరీ, ఫిజియోథెరపీ లాంటి కార్యక్రమాల ద్వారా సాధారణ పిల్లలతో సమానంగా దివ్యాంగ విద్యార్థులు ముందుకు వెళ్లేటట్లు సమగ్ర శిక్ష ప్రత్యేక ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు సెక్రటరీ విజయమ్మ, సమగ్ర శిక్ష కో ఆర్డినేటర్ అర్షం రాజు, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, అలింకో డాక్టర్లు శ్వేత, రవికుమార్, సిరాజ్, ఐఈఆర్పీ లు పావని, సుమన్, రమేష్, సుబ్బారెడ్డి, గంగాధర్, రవి, సుమ, సుకన్య, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.




# శ్రీరాములపల్లిలో పశువైద్య శిభిరం

## కృత్రిమ గర్భధారణ చేయించాలి

## జిల్లా పశు వైద్యాధికారి డా. విజయ భాస్కర్

*ములుగు, నవంబర్ 9, ప్రభాతవార్త :*

రైతులు పశువులకు కృత్రిమ గర్భధారణ చేయించాలని జిల్లా పశు వైద్యాధికారి డా. విజయ భాస్కర్ అన్నారు. ములుగు మండలంలోని అబ్బాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీరాముల పల్లి గ్రామంలో బుధవారం పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు వైద్య శిభిరం శిభిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మొత్తం 38 పశువులకు గర్భస్థ పరీక్షలు నిర్వహించి చికిత్స చేయడం జరిగింది. ఈ సందర్భంగా డా. విజయ భాస్కర్ మాట్లాడుతూ శీతాకాలంలో పశువులు ఎక్కువగా ఎదకు వచ్చే అవకాశం ఉంటుందని, రైతులు కృత్రిమ గర్భధారణ చేయించి, చూడి నిలిచేలా సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎల్డీఏ ఈసీ మెంబర్ రత్నాకర్, మల్లంపల్లి పశువైద్యాధికారి డా. జినుగు శ్రీధర్ రెడ్డి, జంగాలపల్లి పశు వైద్యాధికారి డా. నవత, గోపాలమిత్ర సూపర్వైజర్ ఐలుమల్లు, గోపాలమిత్ర సత్తిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కమలహాసన్, శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.



# రామప్ప విశిష్టత, కట్టడాలపై అవగాహన పెంచుకోవాలి

## ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య

*వెంకటాపూర్, నవంబర్ 9, ప్రభాతవార్త :*

రామప్ప విశిష్టత, కట్టడాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. పాలంపేట రైతు వేదికలో రెండు రోజుల పాటు రామప్ప కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమాన్ని కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి బుధవారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప పరిసర ప్రాంతాలను సంరక్షించుకునే దానిపై ఎక్కువ యువతకు స్థానిక ప్రజలకు అవగాహనన ఉండాలన్నారు. కాకతీయ హెరిటేజ్ ట్రస్టు ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించుచున్న రామప్ప కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. రెండు రోజులు అవగాహన సదస్సులో పాల్గొన్న వారు రామప్ప విశిష్టత కట్టడాలపై ఇతరులకు తెలియజేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఇంటెక్ ప్రొఫెసర్ పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.




# ప్రయాణికులకు సురక్షిత సేవలందిస్తున్న టీఎస్ ఆర్టీసీ

## డిఎం సత్యనారాయణ

*ఏటూర్నాగారం, నవంబర్ 9, ప్రభాతవార్త:*

టీఎస్ ఆర్టీసీ ప్రజలకు సురక్షిత సేవలందిస్తున్నాయని, ఆర్టీసీలో ప్రయాణం ప్రజలకు భద్రత,బరోసా కల్పిస్తుందని వరంగల్ -2 డిపో మేనేజర్ సత్యనారాయణ అన్నారు. ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమంలో బుధవారం ఏటూర్నాగారం బస్టాండ్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఆర్టీసీ ప్రజలకు 90 సంవత్సరాలుగా మెరుగైన సేవలందిస్తూ ప్రజల మనసు గెలుచుకుందని కొనియాడారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా టీఎస్ఆర్టీసీ సేవలందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ నజియా సుల్తానా, సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి,, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు, రాంనర్స య్య,కంట్రోలర్ చల్ల శ్రీనివాస్, శంకర్, ప్రయాణికులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు నూతన భవనాలు ఏర్పాటు చెయ్యాలి

## ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్

*బయ్యారం నవంబరు 9 ప్రభాతవార్త:*

మండలంలోని కొత్తగూడ గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఉన్న విద్యార్థులు చెట్లకిందనే చదువులనుసాగిస్తున్నారని ఎఐఎస్ఎఫ్ జిల్లాఅధ్యక్షుడు లోకేష్ తెలిపార. మంగళవారం తమ విద్యార్థి సంఘ బృందం ఈ పాఠశాలను సందర్శించామని ఇక్కడ భవనాలు లేవు ,విద్యార్థులు చెట్లకిందనే చదువు కుంటున్నారని అన్నారు.ఉన్నది ఒక్క భవనం చదువుకునే విద్యార్థులు 80మంది ఉన్నారని .దీంతో విద్యార్థుల సంఖ్యకు తగ్గ గదులు లేవని దీంతో విధ్యాబ్యాసం సక్రమంగా సాగటం లేదని అవేదన వ్యక్తం చేశాడు.ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే నూతన భవనాలు నిర్మించాలని కోరారు .అదికారులు ,ప్రభుత్వం పట్టించుకోక పోతే తమ సంఘం అద్వర్యంలో దశల వారిగా ఉద్యమం చే పడుతామని హెచ్చరించాడుఈ పాఠశాలను సందర్శించిన వారిలో జిల్లా నాయకులు తోకల ఉదయ్, ప్రదీప్,తదితరులు ఉన్నారు.




# అన్నం ఆత్మీయ సన్మాన పోష్టర్ఆవిష్కరణ

*గార్ల, నవంబర్9 ప్రభాతవార్త:*

గార్లమండల శివారు గండిగ్రామానికి చె ందిన అనాథల, వృద్దుల, మానసిక, వికలాంగుల ఆరాద్య దైవంగా భావించే అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకులు మన అన్నం శ్రీనివాసరావు ఆత్మీయ సన్మాన అహ్వాన



పోష్టర్ను సన్మాన కార్యక్రమ నిర్వహణ కన్వినర్ బూడిద అరుణ్గౌడ్, ప్రముఖులు పానుగంటి రాధాకృష్ణ, కందునూరి ఈశ్వరలింగం, లతో కలిసి పోష్టర్ను ఆవిష్కరించారు. ఈనెల11న స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో జిల్లా కలెక్టర్ కె.శంశాక, జిల్లా ఎస్పి శరత్చంద్రపవార్ చేతుల మీదుగా జరిపించే ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతు ప్లెక్సీ పోష్టర్లను రోడ్లకు ఇరువైపుల ఏర్పాటు చేశారు. సమాజ సేవచేయాలనే దృక్పదంతో ఖమ్మం పట్టణంలో అన్నం ఫౌండేషన్ స్థాపించి వృద్దులు, వికలాంగులు, అనాధలకు అశ్రమం కల్పించి అక్కున చేర్చుకొని సేవలందించడమే కాక అనాధ శవాలకు దహనసంస్కారాలు జరిపించి ఆత్మలకు శాంతిచేకూరే విధంగా ఉచితంగా సేవలందిస్తు మానవ సేవయే మాధవసేవగా నిరూపిస్తు వారిపాలిట ప్రత్యక్ష దైవంగా మారిన మన అన్నం మనవాడు కావడం మనకెంతో గర్వకారణం. సంఘసేవకునికి ఆత్మీయంగా సన్మానించుకోనే భాగ్యం కలగడం మనకెంతో అదృష్టం. అన్నం ఒక్కరివాడు కాదు మనందరివాడు అందుకు ఈఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని, ఘనంగా నిర్వహించే విధంగా సలహా, సూచలను చేయాలని ప్రజాప్రతినిధులు, మండల అన్నిపార్టిల నాయకులు, ప్రముఖులు, శ్రేయోభిలాషులు, విద్యావేత్తలు, యువత, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఘనంగా ఎంపిటిసి వెంకట్లాల్ జన్మదినవేడుకలు

*గార్ల, నవంబర్9 ప్రభాతవార్త:*

మండల మాజీఎంపిపి, ముల్కనూరు ఎంపిటిసి కాంగ్రేస్పార్టి మండల నాయకులు మాళోత్ వెంకట్లాల్ జన్మదిన వేడుకలు మండల కాంగ్రేస్ పార్టి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక నెహ్రూసెంటర్లో మండల పార్టి ఆద్వర్యంలో ఆయనతో కేక్ను కట్చేయించి స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపి టాపాసులు కాల్చి సంబురాలు చేశారు. అయురారోగ్యాలతో భవిష్యత్లో మరెన్నో ఉన్నత పధవులు అలంకరించి ప్రజలకు మరింత సేవలందించాలని కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రేస్పార్టి మండల వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, గుండావెంకటరెడ్డి, పసుపులేటి రామారావు, దీకొండరాము, పల్లానర్స య్య, షేక్ యాకూబ్పాష, సామిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మెరుగు వినోద, ఎర్రగడ్డ శ్రీను, నగేష్, భిక్షపతి, బాదం సురేందర్, కోలకుమార్, బాదావత్ రవి, పాలేరు వెంకటేశ్వర్లు, ఎల్లంకి సాయి, తదితరులున్నారు.



## కందగిరి జాతరపై పాలకులు ఇచ్చిన మాట నీటిమూటలేనా

### జాతరలో భక్తుల అవస్థలు
### పాలకులు మారినా అమలుకాని అభివృద్ధి పనులు
### గుట్టపైకి వెళ్లాలంటే తప్పని తిప్పలు
### డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యా గతంలో ఇచ్చిన హామీ అమలు కాలేదు
### జాతర ఏర్పాట్లలో అధికారుల నిర్లక్ష్యం



**కురవి, నవంబర్ 09, ప్రభాతవార్త:** గత కొన్ని సంవత్సరాలుగా జిల్లాలోని కార్తీకమాసం పురస్కరించుకొని జరిగే అతిపెద్ద జాతర కురవి మండలంలోని కందికొండ గ్రామ సమీపార కందగిరి గుట్టపై జరిగే జాతరకు జిల్లాతో పాటు ఇతర జిల్లాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి గుట్టపై వెలసిన శ్రీ లక్ష్మినర్సింహ స్వామి, వెంకటేశ్వర స్వాములను దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటారు. అయితే ప్రతి సంవత్సరం డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్‌తో పాటు ఇతర ప్రజా ప్రతినిధులు జాతర సమయంలో గుట్ట వద్దకు వచ్చి వచ్చే సంవత్సరం జాతర వరకు గుట్టపైకి భక్తుల సౌకర్యం కొరకు మెట్ల నిర్మాణంతో పాటు గుట్టపైన కోనేరు ప్రాంతంలో సౌకర్యాలు కల్పిస్తామని భక్తుల ముందు హామీలు ఇచ్చి వెళుతుంటారు. అయినా ఏ ఒక్క రోజు కూడా కందికొండ గుట్ట అభివృద్ధి పనులపై ఇచ్చిన హామీలను అమలు చేయకుండా గాలికి వదిలివేయడం వలన ప్రతి సంవత్సరం జాతరకు వచ్చే భక్తులకు గుట్టపైకి ఎక్కాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వెళ్లక తప్పడం లేదు. ఇదిలా ఉండగా గతంలో ప్రస్తుత రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఉద్యమ సమయంలో కందికొండ జాతరకు వచ్చి గుట్ట నిర్మాణ పనులకోసం స్వరాష్ట్రంలో అభివృద్ధి చేసుకుందామని చెప్పిన వ్యక్తి రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి సుమారు 8 సం॥లు అయినా ఇచ్చిన హామీలను అమలు చేయలేదని భక్తులు విమర్శించారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో ఎక్కువ సార్లు ఎమ్మెల్యేగా, ఒక్కసారి మంత్రిగా ఎన్నికైన రెడ్యానాయక్‌కు గుట్ట మరమ్మత్తు పనులు ఎందుకు చేపట్టటం లేదని భక్తులు ప్రశ్నిస్తున్నారు. అయితే బుధవారం జరిగిన కందికొండ జాతరలో మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత దర్శనానికి వచ్చిన సమయంలో భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ తన తండ్రి అయిన డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ ఆరోగ్యం బాగాలేదు కావున కందికొండ జాతర పనులు పూర్తి కాలేదు కాన వచ్చే జాతర వరకు పనులు పూర్తి చేస్తామని, ఆ బాధ్యత నేను తీసుకుంటానని తెలిపారు.

#### కందగిరి గుట్టను సందర్శించిన ప్రజాప్రతినిధులు, నాయకులు

ప్రతి సంవత్సరం ఎంతో వైభవంగా కార్తీక మాసంలో జరిగే కందగిరి గుట్టపై వెలసిన వెంకటేశ్వర స్వామి, లక్ష్మీనర్సింహ స్వాములను దర్శించుకునేందుకు భక్తులతో పాటు కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ నియోజక వర్గ బాధ్యులు, టిపిసీసీ సభ్యులు మాలోత్ నెహ్రూనాయక్, జాటోత్ రామచంద్రునాయక్, జెడ్పీటీసి బండి వెంకట్ రెడ్డి, కందికొండ గ్రామ సర్పంచ్ వడ్డూరి పద్మతో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు. సర్పంచ్ పద్మ మాట్లాడుతూ జాతర సమయంలో ఎలాంటి ఆటంకాలు జరగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసిన ప్రజా ప్రతినిధులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

#### ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ శరత్ చంద్రపవార్

జాతన సమయంలో భక్తులకు, ప్రజా ప్రతినిధులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ఉండేందుకు కందగిరి గుట్ట ప్రాంతంలో పోలీసులచే భారీ బందోబస్తు ఏర్పాటుచేసి ఏర్పాట్లను జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ పరిశీలించారు.





## పెరటి కోళ్ల పెంపకానికి జిల్లాకు రూ.2.18 లక్షలు

### జిల్లా పశు వైద్యాధికారి డా. విజయ భాస్కర్



**ములుగు, నవంబర్ 9. ప్రభాతవార్త :** పెరటి కోళ్ల పెంపకం కోసం తెలంగాణ ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రూ. 2 లక్షల 18 వేలు మంజూరు అయినట్లు జిల్లా పశు వైద్యాధికారి డా. విజయ భాస్కర్ తెలిపారు. ఒక యూనిట్ 25 కోడి పిల్లలు 4 వారాల వయస్సు కలిగినవి వీటికి అన్ని రకాల టీకాలు వేసి మనకు అందజేయబడతాయని అన్నారు. ఒక యూనిట్ విలువ రూ. 1850 లు దీనిలో సబ్సిడీ రూ. 1250 లు లబ్దిదారుని వాటా ధనం రూ. 600 లు చెల్లించాలని తెలిపారు. ఒక్కొక్క మండలాని 19 యూనిట్‌ల చొప్పున మొత్తం తొమ్మిది మండలాలకు 175 యూనిట్లు మంజూరైనట్లు ఆయన వివరించారు. ఇట్టి యూనిట్లు స్థానిక పశవైద్యుడు గ్రామ సభ ఆమోదంతో లబ్దిదారులని ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ పెర్సెంటేజీ ప్రకారం ఎంపిక జరుగుతుందని, ఇట్టి ఎంపిక డిసెంబర్ 10 వ తేదీ లోపు పశు వైద్య, పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు స్థానిక పశు వైద్యధికారిని సంప్రదించి జత పరచవలసిన పత్రాల వివరాలు మరియు దరఖాస్తు ఫారం పొందవచ్చునని ఆయన వివరించారు.

## రామప్ప రోడ్డుకు మరమ్మతులు

### వార్త కథనానికి స్పందన



**వెంకటాపూర్, నవంబర్ 9, ప్రభాతవార్త :** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన రామప్ప దేవాలయం రోడ్డును ఆర్ అండ్ బి అధికారులు బుధవారం మరమ్మతులు చేపట్టారు. గత నాలుగు రోజుల క్రితం రామప్పలో పొంచి ఉన్న ప్రమాదం అనే శీర్శికన వార్త జిల్లా టాబ్లాయిడ్‌లో కథనం ప్రచురితమైంది. దీనితో ఏఈ రాకేశ్ ఆధ్వర్యంలో రోడ్డుకు పడిన గుంతను పూడ్చివేశారు.

## రైతులు మధ్య దళారులను ఆశ్రయించవద్దు

### రైతును రాజును చేయడమే కేసిఆర్ లక్ష్యం... ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య



**స్టేషన్ ఘనపూర్, నవంబర్ 9, ప్రభాతవార్త** తెలంగాణలో అమలవుతున్న మోడల్ పథకాలు దేశమంతటా అమలు కావాలంటే కేసిఆర్ దేశ ప్రధాని కావాలని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. బుదవారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని చిల్పూరు మండలంలోని దేశాయితండా, పుల్లగుట్ట, కృష్ణాజిగూడెం, ఫతేపూర్, లింగంపల్లి గ్రామాలలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే రాజయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మధ్య దళారుల చేతులలో మోసపోకుండా ఉండాలనే ఆలోచనతో సీఎం కేసిఆర్ రాష్ట్రంలో 7100 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతులపై కక్షగట్టి ధాన్యం కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. ఏవన్ గ్రేడ్‌కు క్వింటాకు 2060 రూపాయలు, కామన్ గ్రేడ్‌కు 2040 రూపాయల మద్దతు ధరను కల్పిస్తూ క్వింటాకు 600 రూపాయలను నష్టంతో మొత్తం 3 వేల కోట్ల నష్టాన్ని భర్తిస్తూ కేంద్రంతో సంబంధం లేకుండా నేరుగా రాష్ట్ర ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తుందని పేర్కొన్నారు. కోటిన్నర ఎకరాలకు సాగునీరు అందించడం ద్వారా ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 1.24 కోట్ల ఎకరాల భూమి సాగు చేయబడుతుతుంటే అందులో రికార్డ్ స్థాయిలో 62.12లక్షల ఎకరాలలో ఈ వానకాలం(ఖరీఫ్ సీజన్)లో వరి అధికాంగా సాగు చేయబడిందన్నారు. అంటే తెలంగాణలో సాగు చేయబడుతున్న 1.24 కోట్ల ఎకరాలలో 62.13 లక్షల ఎకరాలలో వరి సాగుచేయబడడం ద్వారా కోటి మెట్రిక్ టన్నులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందన్నారు. అందుకే సీఎం కేసిఆర్ తగినన్ని నిధులు సమకూర్చడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వమే రైతుల వద్ద నుండి నేరుగా వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. కావున రైతులెవ్వరు కూడా మధ్య దళారులకు మిల్లర్లకు బ్లాక్ మార్కెట్ ద్వారా అమ్ముకోవడం ద్వారా రైతులు నష్టపోయే ప్రమాధం ఉందని రైతులు పండించిన ప్రతి గింజను కూడా రాష్ట్ర ప్రభుత్వం కొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా జడ్పిచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, ఎంపిపి బొమ్మిశెట్టి సరితా బాలరాజు, పీఏసిఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుజ్జగిరి రాజు, వెంకటేశ్వర ఆలయ చైర్మన్ పొట్టపల్లి శ్రీధర్‌రావు, మండలాధ్యక్షుడు భూక్య రమేష్‌నాయక్, జిల్లా నాయకులు పోలెపెల్లి రంజిత్‌రెడ్డి, సీఈవో ముగ్దుమ్, నాయకులు పోలెపెల్లి రంజిత్‌రెడ్డి, సీవో ముగ్దుమ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## సదరంకు వచ్చే దివ్యాంగులకు సహకరించాలి

**మహబూబాబాద్, నవంబర్ 09, ప్రభాతవార్తః** సదరం ధృవీకరణ పత్రం కొరకు ఆసుపత్రికి వచ్చే దివ్యాంగులకు, వ్యాధి గ్రస్తులకు సహకారం అందచేయాలని అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి సదరం క్యాంపు పనితీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలకు వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉంటూ అత్యవసరమైన చికిత్సకు సంబంధించిన మందులు, వైద్య పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని, మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకొన్నారు. అదేవిధంగా దివ్యాంగులకు వారు కూర్చోవడానికి వారికి అనుకూలమైన వసతులు కల్పించాలన్నారు. ఎప్పటికప్పుడు ఆసుపత్రి రికార్డులను అప్డేట్ చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా ఆసుపత్రిని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకుంటూ అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ పరిశీలనలో ఆమె వెంట జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖాధికారి సన్యాసయ్య, డిపిఎం చంద్రశేఖర్, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, పాల్గొన్నారు.



# అనంతలక్ష్మి వైద్య కళాశాల సమస్యలు పరిష్కారించాలి

## ..ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష్యుడు చుక్క ప్రశాంత్

**మామునూర్ నవంబర్ 9(ప్రభాతవార్త:**

వరంగల్ జిల్లాలోని అనంతలక్ష్మి ఆయుర్వేదిక్ వైద్య కాళాశాల సమస్యలను వెంటనే పరిష్కారించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ డిమాండ్ చేశారు. జిల్లా కమిటి ఆధ్వర్యంలో కళాశాలకు సందర్శించి విద్యార్థుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రెండే ప్రదేశాలలో అయుర్వేదిక్ కళాశాలలో విద్యార్థుల కు చదువును దూరం చేయాలని విద్యార్థుల అడ్మిషన్స్ క్యాన్సల్ చేసి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అన్నారు. వైద్యకళాశాలలో 66 మంది సిబ్బందికి కేవలం20మంది సిబ్బంది, 200మంది అమ్మాయిలకు ఒకే బాత్రూం, ప్రభుత్వ కాలేజి లో వార్డెన్ లేనటువంటి పరిస్థితి, వర్కర్స్ కావాల్సి వస్తే బయట నుంచి పిలిపించుకొని నెలకు 300 రూపాయలు చొప్పున వారికి ఇచ్చి వంట చేయించుకుని వడ్డించుకునే పరిస్థితి నెల కొందన్నారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వాలి, ఫైనలియర్ విద్యార్థులకు స్టైఫండ్ చెంచాల్సిందే, అలాగే వైద్య కళాశాలలో



అన్ని సమస్యలను తక్షనమే పరిష్కారించాలని హెచ్చరించారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మునేందర్ మహేష్ విక్రమ్ సురేష్ బిట్టు విద్యార్థులు పాల్టోన్నారు.

# విద్యారంగ సమస్యలకై పార్లమెంట్ ముట్టండి

## ..ఎఐ.ఎస్.ఎఫ్ జిల్లా అధ్యక్షులు ల్యాదల్ల శరత్

**మామునూర్ నవంబర్ 9(ప్రభాతవార్త:**

దేశ వ్యాప్తంగా విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కై నూతన జాతీయ విత్య విధానం రద్దు పై ఎఐ.ఎస్. ఎఫ్ అధ్వర్యంలో నవంబర్ 25న చలో పార్లమెంట్ ముట్టడిని విజయ వంతం చేయాలని ఎఐ.ఎస్.ఎఫ్ జిల్లా అధ్యక్షులు ల్యాదల్ల శరత్పిలుపుపిచ్చారు. మంగళవారం శివనగర్ లోని ఎఐ.ఎస్.ఎఫ్ కార్యలయంలో పార్లమెంట్కి సంబంధించిన కరపత్రాన్ని విడుతల చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మోడి ప్రభుత్వం నూతన జాతీయ విద్యవిధానం తీసుకువచ్చి విద్యను ప్రైవేటీకరణ చేసే కుట్రాన్నారు. భగత్ సింగ్, అంబేద్కర్, పెరియర్, నారయణగురు లాంటి వారి చరిత్రను పాఠ్యాపుస్తకాల నుంచి తొలగించి దేశ ద్రోహి సార్కర్ జీవిత చరిత్రను చేర్చ దేశ చరిత్రను వక్రీకరివచారు అన్నారు. అలాగే మెడికల్ నీట్ పరీక్ష ప్రాంతీయ బాషలో నిర్వహించక పోవడం వలన ప్రతిభ ఉన్న వారికి అన్యాయం జరుగుతుంతన్నారు. త్రిబుల్ ఐటి లాంటి విద్య సంస్థలను రాష్ట్రంలో నెలకోల్పలేదు, విభజన చట్ట ప్రకారం ట్రైబల్ యూనివర్సిటి జూడలేదు, జిల్లా కో నవోదయ హమి మరిచారన్నారు. అందుకే బిజేపి పార్టీ కుట్రలను తిప్పికొట్టడానికి పార్లమెంట్ ముట్టడి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రబంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఈసంపల్లి సాగర్, సురేందర్, ప్రవీణ్, చందర్, శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో దళారుల మోసాలు

## అధిక ధర ఆశ చూపి పత్తి కొనుగోళ్ళు...తూకాల్లో తేడాలు

## క్వింటాలుకు 15 నుండి 20 కిలోల తేడా...

**నడికూడ,(ప్రభాతవార్త:**

ఈ సంవత్సరం పత్తి రైతులకు పంట దిగుబడులు రాక నష్టపోయామని రైతులు మొరపెట్టుకుంటూ ఉంటే మరోవైపు పత్తి దళారులు రైతులను మోసం చేస్తున్నారు. మార్కెట్ రేటు కంటే అధిక రేటు ఆశ చూపి కాంటా కొడుతూ రైతులను ధగా చేస్తున్నారు. ఈ దళారులు గ్రామాల్లో తిరుగుతూ ఏ ఖర్చు లేకుండా మార్కెట్ రేట్ కంటే ఎక్కువ రేటు పెడుతామని చెబుతూ రైతుల ఇంటి వద్దే పత్తి కొనుగోలు చేస్తున్నారు. కొనుగోలు చేసిన తర్వాత పత్తి తూకంలో వారి చేతివాటం చూపిస్తూ ఒక క్వింటాల్కు దాదాపు 15 నుండి 20 కిలోల వరకు కాంటా కొట్టి రైతులను మోసం చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో పట్టుబడులు పోనూ లేబర్ చార్జీలు కూడా రైతులకు వచ్చే పరిస్తితి కనబడడం లేదు. నడికూడ మండల పరిదిలో గ్రామాల్లో పక్క మండలాల నుండి దళారులు వచ్చి మార్కెట్ రేటు కంటే అదనపు రేటుతో ఎలాంటి ఖర్చులు లేకుండా రైతుల వద్ద కొనుగోలు చేస్తున్నారు. కాని ఒక క్వింటాలుకు 15 నుండి 20 కిలోల వరకు తూకాల్లో తేడాలు ఉంటున్నాయి. నడికూడ మండల కేంద్రంలో కొందరి రైతుల వద్ద కొనుగోలు చేయగా వారికి క్వింటాలుకు 20 కిలోల తేడా వచ్చింది గమనించి నిలదీయగా తేడా వచ్చిన డబ్బులు చెల్లించినట్లు తెలుస్తుంది. ఆరుగాలం కష్టపడి పండించిన తర్వాత పంటను అమ్ముకునేటపుడు దళారుల చేతిలో మోసపోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇంత జరుగుతున్నా సంబందిత అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో దళారులు చెలరేగిపోతున్నారు. ఇలా దళారుల చేతిలో మోసపోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుకుంటున్నారు.

# పట్టుదలతోనే తమ లక్ష్యాన్ని సాధించగలరు

## -ఎమ్మెల్యే చల్లాధర్మారెడ్డి

**సంగెం, నవంబర్ 9, ప్రభాతవార్త**

పట్టుదలతోనే తాము అనుకున్న లక్ష్యాన్ని సాధించగలగుతారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. పరకాల నియోజకవర్గ పరిధి లోని సంగెం గీసుగొండ మండలాల మున్సిల్ డివిజన్ పరిధిలోని విద్యార్థినీ విద్యార్థులు ఎస్ఐ కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం చల్లా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కోచింగ్ సెంటర్లో శిక్షణ పొందిన అభ్యర్థులు, ఇటీవల జరిగిన పోలీస్ ప్రిలిమ్స్ పరీక్షల్లో అర్హత సాధించిన ఎస్సై కానిస్టేబుల్ అభ్యర్థులకు బుధ వారం సంగెం గీసుగొండ మండలాల పరిధిలోగల కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో ఉచిత ఈవెంట్స్ శిభిరాన్ని ఎమ్మెల్యే ధర్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇదివరకు చల్లా ట్రస్ట్లో శిక్షణ పొంది ప్రిలిమ్స్ పరీక్షల్లో అర్హత సాధించారో అదే మాదిరిగా ఈవెంట్స్లో కూడా అత్యంత పటుదలతో అర్హతను సాధించి ఉద్యోగాలు పొందాలని



మీ కన్నతల్లిదండ్రులకు చల్లా చారిటబుల్ ట్రస్ట్కు మంచిపేరు తేవాలని ఆయన కోరారు. ఈవెంట్స్లో శిక్షణ పొందుతున్న అభ్యర్థులు శిక్షణ అధికారులు ఇస్తున్న సాధనక్రియలో నిశ్చల స్థితిలో సాధనపైనే తమదృష్టిని కేంద్రీకరించి తాము అనుకున్నలక్ష్యాన్ని సాధించుకున్నప్పుడే ఉద్యోగంలో చేరి సమాజసేవలో సత్పౌరునిగా రాణిస్తూ ఒక కుటుంబ బాధ్యుడిగా నీ కర్తవ్యాన్ని నెరవేర్చుకున్న వాడవవుతారి ఆయన ఉపోద్ఘాటించారు. ఈ సందర్భంగా చల్లా ట్రస్ట్ శిక్షణ తీసుకొని ప్రిలిమ్స్ పరిక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్య క్రమంలో మామునూరు ఏసీపీ నరేష్కుమార్ గీసుకొండ సర్కిల్ సీఐ రాయల వెంకటేశ్వర్లు సంగెం ఎస్సై పి. దేవేందర్ గీసుగొండ ఎస్సై స్వేత దేవేందర్ రెడ్డి వరంగల్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్రావు, సంగెం మండల జడ్పీటీసీ గూడసుదర్శన్ రెడ్డి, గీసుగొండ జడ్పీటీసీ పోలీస్ ధర్మారావు సంగెం మండల రైతు సమితి అధ్యక్షులు కందకట్ల నరహరి జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పులుగూర్ సాగర్ రెడ్డి సంగెం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గుండేటి బాబు, సంగెం మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పీ.సారంగపాణి సంగెం గీసుగొండ టీఆర్ఎస్ మండలాల నాయకులు డోలి చిన్ని వీరగోని రాజ్కుమార్, వరంగల్ జిల్లా జాగృతి కన్వీనర్, యార బాలకృష్ణ, వివిధ గ్రామాల సర్పంచ్లు ఎంపీ టీసీలు, యూత్ నాయకులు పి. పురుషోత్తమ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

వరంగల్ వార్త

# ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన అవసరం

## ..జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి జూబిషెట్టి ఉపేందర్ రావు

**వరంగల్ నవంబర్ 9(ప్రభాతవార్త:**




ప్రతి ఒక్కరి చట్టాల పై అవగాహన కలిగి ఉండడం అవసరమని వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి జూబిషెట్టి ఉపేందర్ రావు అన్నారు. జాతీయ రాష్ట్ర న్యాయ సేవాధికార సవస్థల కార్యచరణలలో భాగంగా, వడ్డేపల్లి లోని సహృదయ అనాధ వృద్ధాశ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సులో పాల్గొన్నారు. ఈ విజ్ఞాన సదస్సులో న్యాయ మూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి చట్టాలపై వివిధ సంక్షేమ పధకాలపై అవగాహన ఖచ్చింతగా ఉండాలని తెలియజేశారు. వృదులకు, సరైన ఆరోగ్య,ఆహర, భద్రత, పోషణ అందించడం అనేది నిర్వాహకుల యొక్క ముఖ్యమైన కర్తవ్యం అని గుర్తు చేశారు. వృద్ధుల అరోగ్య వ్యక్తి గత సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అలాగేఅశ్రమ లోని వృద్ధుల వ్యక్తిగత ఆరోగ్య సమస్యలు వృద్ధులకు సక్రమంగా పెన్షన్లు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న అనాధ వృద్ధులకు పండ్లును అందించారు. ఈ కార్యక్రమంలో సహృదయ అనాధ వృద్ధాశ్రమం సంస్థ నిర్వాహకులు యాకూబీ పాల్గొన్నారు.

# రామచిలుకలకు ఆహారంగా వరి దాన్యం



**నడికూడ,(ప్రభాతవార్త:**

రామచిలుకలకు ఆహారంగా కల్లాల్లో ఆరబోసిన వరి దాన్యమయింది. దాన్యం కల్లాపై ఉదయం పూట రామచిలుకలు చేరి వరి దాన్యాన్ని ఆహారంగా సేకరిస్తున్నాయి. చుట్టు పక్కలా ఎక్కడా వాటికి ఆహారం లేకపోవడంతో రైతులు ఆరబోసిన దాన్యమే వాటికి ఆహారంగా మారింది. దీంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. పదుల సంఖ్యలో వరి దాన్యంపై చేరిన రామచిలుకలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి.

# మృత కుటుంబాన్ని పరామర్శించిన బీజేపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు



**పోచమ్మమైదాన్, నవంబర్ 9, ప్రభాతవార్త**

తూర్పు నియోజకవర్గంలోని జక్కం ఫ్రాన్సిస్ చెన్నారెడ్డి కాలనీ బుధవారం అనారోగ్యంతో మృతి చెందడంతో వారి పార్థీవ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించిన బీజేపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్ర బెల్లి ప్రదీప్ రావు. ఈ కార్య క్రమంలో బీజేపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త

## జూనియర్ కళాశాలలో ఘనంగా ప్రపంచ ఉర్దు బాష దినోత్సవం

*జనగామ, నవంబర్ 9, ప్రభాతవార్త*




ప్రముఖ ఉర్దు రచయిత, తత్వవేత్త రాజకీయ నాయకులు అయినా అలామే మహ్మద్ ఇక్బాల్ 145వ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రపంచ ర్దు దినోత్సవం, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ధర్మకంచ జనగామాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ అఫ్జల్ అధ్యక్షత వహించగా ఉర్దు బాషా దినోత్సవ ప్రాముఖ్యతను తెలిపారు. గౌరవ డీఐఈవో బైరి శ్రీనివాస్, ముఖ్య అతిథిగా పాల్గొని బాషల యొక్క గొప్పతనం తెలిపి, ప్రపంచ ఉర్దు బాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కాలేజి డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు గట్టు వెంకటేశ్వర్లు కూడా పాల్గొని ఉర్దుబాషా దినోత్సవ శుభాకాం క్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉర్దుబాష అధ్యాపకురాలైన ఇశ్రాత్‌భానుని కార్యక్రమ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్య్వరకమంలో ఎన్‌ఎస్ఎస్ మొదటి యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. వస్కుల శ్రీనివాస్, మరిపెల్ల రవిప్రసాద్, లైబ్రేరియన్ రంగన్న, డా.సవ్వాసి శ్రీనివాస్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## వేలంపాట వాయిదా

*లింగాల గణపురం, నవంబర్ 9, ప్రభాతవార్త*

జనగామ జిల్లా లింగాలగణపురం మండలంలోని శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం నవాబుపేట, పశువుల సంత వేలం పాట బుదవారం జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించబడినది. ఈ వేలం పాటలో హెచ్చు పాటదారులు చింతల వెంకన్న 8,65,0000 రూపాయలకు వేయగా గతంలో 8621519 రూపాయలు గతంలో కంటే 28481 రూపాయలు మాత్రమే హెచ్చురాగా దేవాదాయ శాఖ అధికారులు ఈ యొక్క టెండర్ను వాయిదా వేయడం జరిగింది. తదుపరి టెండర్ తేది త్వరలో వెల్లడిస్తామని ఈవో అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బూడిద జయ రాజేశ్వర్, ఎంపిటిసి తీగల సిద్దుగౌడ్, వర్కింగ్ కమిటీ చైర్మన్ తీగల శ్రీనివాస్‌గౌడ్, డైరెక్టర్స్, ఈవో రజిని కుమారి, ఇన్స్పెక్టర్ సంజీవరెడ్డి, కుర్రేముల మోహన్, ఆలయ సిబ్బంది, పాఠదారులు పాల్గొన్నారు.



## పౌష్టికాహారాన్ని అందించడంలో ప్రభుత్వం విఫలం

*లింగాలగణపురం, నవంబర్ 9, ప్రభాతవార్త*

పౌష్టికాహారాన్ని అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు దడిగ సందీప్‌కుమార్ అన్నారు. లింగాల ఘనపూర్ స్థానిక మండల కేంద్రంలోని గల ఆరద్య పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాలను సందర్శించిన అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యర్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు దడిగ సందీప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థులకు పౌష్టికాహారాన్ని పెట్టడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. ఎందుకంటే సన్న బియ్యం పేరుతో విద్యార్థులకు భోజనం జెడుతున్నామని గొప్పలు చెప్పుకుంటుంది తప్పితే ఆచరణలో మాత్రం పాలిష్ చేసిన బియ్యం కండ్లకు కట్టినట్లుగా కనబడుతున్నాయని అన్నారు. కనీసం విద్యార్థులకు సరిగ్గా కూరలు కూడా పెట్టడం లేదని నీళ్ల చారుతో విద్యార్థులు తినలేక పస్తులు ఉంటున్నారని ఇట్టి విషయంపైన జిల్లా యంత్రాంగం పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కోరారు. ఈ విషయంపై జిల్లా అధికారులు స్పందించి సమస్య పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఉద్యమాలు ఉదృతం చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## రైతులు ఆయిల్‌ఫామ్‌సాగు పట్ల ఆసక్తి కనబరుస్తున్నారు

*లింగాల గణపురం, నవంబర్ 9, ప్రభాతవార్త*

ప్రస్తుతం మండలంలో 600 ఎకరాల వరకు సాగు కొరకు దరఖాస్తు చేయడం జరిగింది. ఆయిల్ఫామ్ సాగు కొరకు రైతులకు ప్రభుత్వం అనేక రాయితీలు ఇస్తోంది. ఆయిల్ఫామ్ సాగు ద్వారా నాలుగు సంవత్సరాల నుండి 30 సంవత్సరాల వరకు నిరంతర దిగుబడి సాధించవచ్చుని ఉద్యానశాఖ ద్వారా నాలుగు సంవత్సరాల వరకు ఆయిల్ఫామ్ సాగు సంబంధించిన ఎరువులు, అంతరం పంటలు కొరకు రాయితీ ఇస్తుంది. గుమ్మడవెల్లి గ్రామంలో జిల్లెల్ల గణేష్, చిలుకూరు బండరెడ్డి, కే.శ్రీనివాస్‌రెడ్డి, ఫీల్డ్‌లో ఉద్యానశాఖ జిల్లా అధికారి లత మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ సాగుచేస్తున్న రైతులు పంటని పరిశీలించి తగు సలహాలు ఇచ్చారు. మూడు సంవత్సరాలకి గాను ఎకరం ఆయిల్ఫీమ్‌కి గాను 210 అంతర పంటలకి గాను 2100 ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ఆయిల్ ఫామ్ పంట ద్వారా సంవత్సరానికి ఎకరానికి లక్షన్నర రూపాయల వరకు ఆదాయం పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కిరణ్, ఏవో వెంకటేశ్వర్లు, హెచ్‌వో దిరాజ్, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రశాంత్‌రెడ్డి, ఏఈవో స్పందన, రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఆయిల్ఫామ్ సాగు కొరకు ఆసక్తి గల రైతులు ప్రశాంత్‌రెడ్డి ఆయిల్ఫెడ్ ఫీల్డ్ అధికారి 9100215730 సంప్రదించాలన్నారు.



## మాజీ ఎంపిపి కుటుంబానికి ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ నాయకుల ఆర్థిక సహాయం

*బచ్చన్నపేట, నవంబర్ 9, ప్రభాతవార్త*

గుండెపోటుతో మృతిచెందిన మాజీ ఎంపిపి పస్తం మహేష్ కుటుంబాన్ని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుడు మహేష్ మరణం పార్టీ తీరని లోటని మృతుడి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామన్నారు. మృతుడు మహేష్‌కు ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నందున వారి ఉన్నత చదువుల కోసం, వారి పెళ్ళిళ్ల కోసం మండల టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిదులు, నాయకుల నుండి జమ చేయబడిన రూపాయలను మండల పార్టీ ఆధ్వర్యంలో డిపాజిట్ రూపంలో బాండ్ పేపేర్లను అందజేసి ఆర్థికంగా భరోసా ఇస్తామన్నారు. ప్రస్తుతం రెండు లక్షల వరకు జమ అయినట్లు తెలిపారు. మహేష్ భార్య బీటెక్ చదివినందను ఏదో ఒక శాఖలో ఉద్యోగ అవకాశం కల్పించుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి, జడ్పిటిసి గిరబోయిన భాగ్యలక్ష్మి, అంజయ్య, ఎంపిపి నాగజ్యోతి, కృష్ణంరాజు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గంగం సతీష్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు దూడల కనకయ్యగౌడ్, పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, ప్రజాప్రతినిదులు, నాయకులు వడ్డెపల్లి మల్లారెడ్డి, నరెడ్ల బాల్‌రెడ్డి, మధ ుప్రసాద్, ఖలీలా బేగం, అజామ్, ముసిని రాజుగౌడ్, షబ్బీర్ అహ్మద్, కొండి వెంకటరెడ్డి, గూడ సిద్దారెడ్డి, వమేందర్‌రెడ్డి, కిష్టయ్య, మామిడి ఐలయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

*రఘునాథపల్లి, నవంబర్ 9, ప్రభాతవార్త*

రగునాథపల్లి మండలంలోని వెల్ది గ్రామంలో పెద్దగోని కొమురమ్మ మృతి చెందగా బుదవారం జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ చెంచు రమేష్ రూ.2వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మృదదేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట మాజీ సర్పంచ్ పెద్దగోని ఉప్పలయ్య, తెరాసా నాయకులు జీడికంటి శ్రీనివాస్, పెద్దగోని రాజు, జీడికంటి రాములు తదితరులు ఉన్నారు.



## జిల్లా అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రఫుల్ దేశాయి

*జనగామ, నవంబర్ 9, ప్రభాతవార్త*

జనగామ జిల్లా అదనపు జిల్లా అదనపు కలెక్టర్‌గా ప్రఫుల్ దేశాయ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక ్టర్ సిహెచ్ శివలింగయ్యను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. నూతనంగా అదనపు కలెక్టర్ గా నియమితులైన ప్రఫుల్ దేశాయి స్వంత రాష్ట్రం కర్ణాటక బెల్గాం జిల్లా, మెకానిక్ డిగ్రీ పూర్తి చేసి కర్ణాటక రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్లో ద్వారా ఇరిగేషన్ శాఖలో ఇంజనీర్‌గా పనిచేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్‌ను జిల్లా అధికారులు, కలెక్టర్ సిబ్బంది పూల బోకేతో స్వాగతం పలికారు.



# జీఎంను కలసిన గ్రంధాలయ చైర్మన్

*భూపాలపల్లి, నవంబర్ 09, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియా సింగరేణి జీఎం బళ్లారి శ్రీనివాసరావును జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ బుధవారం మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సన్మానం చేశారు. భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు జీఎం కార్యాలయంలో జీఎం శ్రీనివాసరావును కలసి పలు సమస్యలతో కూడిన వినతి పత్రంను అందజేశారు. అనంతరం బుర్ర రమేష్ మాట్లాడుతూ సింగరేణి ప్రభావిత ప్రాంతాలైన భూపాలపల్లి పరిసరాల నిరుద్యోగ యువత కోసం జిఎంఆర్ఎం ట్రస్ట్‌ను ఎంఎల్ఏ గండ్ర



వెంకటరమణారెడ్డి స్థాపించి ఉచిత కోచింగ్ సెంటర్‌లను ఏర్పాటు చేయటం జరిగిందని వెల్లడించారు. నిరుద్యోగ యువత కోసం అత్యాధునిక గ్రంధాలయం ఏర్పాటు చేసి భవన నిర్మాణం కోసం నిధులను మంజూరు చేయాలని జీఎంను కోరామన్నారు. ఇందుకు జీఎం సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు.




## పశువులకు వాక్సినేషన్

*మహాముత్తారం, నవంబర్ 09, ప్రభాతవార్త*



మహాముత్తారం మండలంలోని ప్రేమ్‌నగర్, కోనంపేట్ గ్రామాలలో బుధవారం పశువులకు ముద్ద చర్మ వ్యాదికి వాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల్లో 380 పశువులకు వాక్సినేషన్ వేయగా సర్పంచ్ ఎం రమ్య, డాక్టర్ వెంకటేష్, సిబ్బంది శ్రీనివాస్, రమేష్, సారయ్య, పోచయ్య పాల్గొన్నారు.

## చిన్న తూండ్ల యూత్ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

*మల్హర్ రావు, నవంబర్ 09, ప్రభాతవార్త*



మండలంలోని చిన్న తూండ్ల గ్రామంలో ఎంఎల్ఏ శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మండల యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు గడ్డం క్రాంతి ఆద్వర్యంలో గ్రామ కమిటీ ఎన్నిక బుధవారం జరిగింది. అద్యక్షుడుగా ఇమ్మడిశెట్టి సాయిరాం, ఉపాద్యక్షుడుగా పులిగంటి రమేష్, ప్రధాన కార్యదర్శిగా ఐలి నరేష్, కోశాధికారిగా కొత్తకొండ సుధీర్, సంయుక్త కార ్యదర్శిగా మంతెన రమేష్, కార్యవర్గ సభ్యులుగా కోట సందీప్, అంబా ల శశికుమార్, సాయికుమార్, గణేష్, వెంకటేష్, వినోద్ ఎన్నికయ్యారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

*మొగుళ్లపల్లి, నవంబర్ 09, ప్రభాతవార్త*

మండలంలోని మొట్లపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థి ఎండి రజాక్ జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాద్యాయుడు గుండెల్లి రాజయ్య తెలిపారు. తెలంగాణ రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆద్వర్యంలో జరిగిన పోటీలలో రజాక్ అత్యుత్తమ ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపియినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం నరసింహాస్వామి తదితరులు రజాక్‌ను అభినందించారు.



## బస్టాండ్‌ను వెంటనే ప్రారంభించాలి

*కాటారం, నవంబర్ 09, ప్రభాతవార్త*

కాటారం మండల కేంద్రంలో బస్ స్టేషన్‌ను వెంటనే ప్రారంభించాలని ఎంపిపి సమ్మయ్య, నాయకులు మల్లారెడ్డి, సమ్మయ్య, విక్రమ్‌రాజు డిమాండ్ చేశారు. యుద్ధప్రాతిపదికన పనులను చేపట్టి ఆర్‌టిసి సేవలను ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని, ప్రయివేట్ వ్యక్తులు ఆక్రమించుకోకుండా తగు చర్యలు తీసుకోవాలని మంథని ఆర్టీసి డీఎంను కోరారు.

## దళిత బందును అమలు చేయాలి

*కాటారం, నవంబర్ 09, ప్రభాతవార్త*

రెండో విడత దళిత బందు కార్యక్రమంలో జర్నలిస్ట్‌లకు అవకాశం కల్పించాలని మాల బేరి రాష్ట్ర కన్వీనర్ పీక కిరణ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కిరణ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బందు పథకంలో దళిత జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాలభేరి నాయకులు దాసరి రమేష్, వెంకటయ్య, మానేటి మహేందర్, సందీప్ పాల్గొన్నారు.



## యూత్ అద్యక్షుడిగా రవీంద్రాచారి

*కాటారం, నవంబర్ 09, ప్రభాతవార్త*



తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం యూత్ అద్యక్షుడుగా ఇబ్రహింప ట్నంకు చెందిన గర్రెపల్లి రవీంద్రాచారి నియమించినట్లు జిల్లా అద్యక్షుడు కొండపర్తి శ్రీనివాసాచారి వెల్లడించారు. జనార్ధనాచారి, రాజేంద్రా చారి, శ్రీనివాసాచారి, తిరుమలాచారి, సతీష్‌చారిలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శ

*మహాముత్తారం, నవంబర్ 09, ప్రభాతవార్త*

మహాముత్తారం మండలంలోని నిమ్మగూడెం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జాడి బానయ్య కుటుంబాన్ని మంథని ఎంఎల్ఏ శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు బుధవారం కాంగ్రేస్ నాయకులు



పరామర్శించారు. మృత కుటుంబానికి 25 కిలోల బియ్యం, 1000 నగదును జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ లింగమల్ల శారదదుర్గయ్య, ఎంపిపి రత్నం సుభద్రసడవలి, కో ఆప్షన్ సభ్యులు నజీర్‌ఖాన్, సర్పంచ్ కండెల ప్రమీల, నాయకులు అజయ్, వినయ్, విజయ్, రాజేందర్ పాల్గొన్నారు.

# గంజాయితో పట్టుబడ్డ ఒకరి అరెస్ట్

*భూపాలపల్లి, నవంబర్ 09, ప్రభాతవార్త*

గంజాయితో పట్టుబడ్డ ఒకరిని బుధవారం అరెస్ట్ చేసినట్లు భూపాలపల్లి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సిహెచ్ రాజిరెడ్డి తెలిపారు. స్థానిక సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. భూపాలపల్లి పట్టణంలోని కేటికే 5వ గని సమీపంలో మధ్యాహ్నం తనతో పాటు ఎస్ఐ రామక్రిష ్ణ వాహనాలను తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా ఒక బైక్ కనపడగా తనిఖీ చేయగా 600 గ్రాములు గంజాయి దొరికిందన్నారు. అట్టి వ్యక్తిని విచారించగా ములుగు జిల్లా వెంకటాపూర్



మండలం లక్ష్మీదేవిపేటకు చెందిన లాబ్ టెక్నీషియన్ మూల ఉమేష్‌గా గుర్తించామని తెలిపారు. పరకాల మండలం వరికోల్‌కు చెందిన అల్లే సాయి అలియాస్ లక్కి కొన్ని రోజుల క్రితం భద్రాచలం అడవుల నుండి ఎండు గంజాయిని తీసుకొని రాగా తక్కువ ధరకు కొనుగోలు చేసినట్లు ఉమేష్ తెలిపాడని, ఈ క్రమంలో భూపాలపల్లి పట్టణంలో విక్రయించుటకు వస్తుండగా పట్టుకోవటం జరిగిందని, ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. ఎవరైనా గంజాయి అమ్ముతున్నట్లు, తాగుతున్నట్లు కాని తెలిస్తే 9440795253 లేదా 100 డయల్ చేయాలని సీఐ రాజిరెడ్డి వివరించారు.

## బిఆర్ఎస్ సింగంపల్లి నూతన గ్రామ కమిటీ ఎన్నిక

*మహాముత్తారం, నవంబర్ 09, ప్రభాతవార్త*

మహాముత్తారం మండలం సింగంపల్లి బిఆర్ఎస్ నూతన మహిళా గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్టమదు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణిరాకేష్ ఆదేశాల మేరకు బుధవారం మండల మహిళా అద్యక్షురాలు లింగమల్ల రమాదేవి కమిటీ ఎన్నిక జరిగింది. అద్యక్షురాలిగా వాసం సరిత, ఉపాద్యక్షులుగా కలుగూరి సమ్మక్క, బందం సంధ్య, స్వరూప, ప్రధాన కార్యదర్శిగా బందం రజిత, కోశాధికారిగా రామగిరి సమత, సంయుక్త కార్యదర్శిగా జాగరిపావని, జాగరి దుర్గమ్మ, ప్రచార కార్యదర్శిగా వాసం సుజాత, బందం స్వప్న, రజితలు ఎన్నికయ్యారు. సర్పంచ్ స్వరూప సునిల్, ఉపసర్పంచ్ కంతి మహేష్‌కుమార్, వార్డు మెంబర్‌లు రవి, కిష్టయ్య, రవి, స్వామి, శివయ్య, గౌరయ్య, వెంకటేష్, పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# పోడు భూములపై సమగ్ర సర్వే నిర్వహించాలి

భూపాలపల్లి, నవంబర్ 09, ప్రభాతవార్త

పోడు భూముల విషయంలో సమగ్ర సర్వే నిర్వహించాలని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అద్యక్షుడు దొంగల రాజేందర్ డిమాండ్ చేశారు. స్థానిక బిఎంఎస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో పోడు భూముల సర్వేలో కొన్ని గ్రామాల్లో పోడు చేసుకుంటున్న రైతుల పేర్లు లేకపోవటం వలన వారు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ప్రభుత్వం రైతులను ధరఖాస్తు చేసుకోవాలని ప్రకటన ఇచ్చినప్పటికి కొంత మంది రైతులు ఈ విషయం తెలియక ధరఖాస్తు చేసుకోలేదన్నారు. అదే విధంగా కొంత మంది ధరఖాస్తు చేసుకున్నా వారి పేర్లు ఆన్‌లైన్‌లో లేనందున మానసికంగా ఆందోళన



చెందుతున్నారని అన్నారు. ఈ విషయంలో కలెక్టర్ చొరవ చూపి వాస్తవంగా పోడు చేసుకుంటున్న వారికి అవకాశం కల్పించి పట్టాలు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈసమావేశంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బట్టు రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాల రాజయ్య, నాయకులు నాంపల్లి కుమార్, కాశబోయిన మల్లేష్, జంజర్ల సురేష్, రాజు, రమేష్, కాజీపేట భద్రయ్య, హరీష్ పాల్గొన్నారు.

## ఘనంగా జీఎస్సార్ జన్మదిన వేడుకలు

భూపాలపల్లి, నవంబర్ 09, ప్రభాతవార్త



భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో నియోజక వర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంకు గండ్ర సత్యనారాయణరావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రూరల్ అద్యక్షుడు సుంకరి రామచంద్రయ్య, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, రాంనేని రవీందర్, రాజిరెడ్డి, తిరుపతిరెడ్డి, నాను, రజనీకాంత్, మహేందర్, తోట రంజిత్, హఫీజ్, సురేష్, శ్రీకాంత్, ప్రసాద్, వెంకటేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## కేటికే 1వ గనిలో మాక్ డ్రిల్ నిర్వహణ

కోల్‌బెల్ట్, నవంబర్ 09, ప్రభాతవార్త



గనిలో విధులు నిర్వహిస్తున్న క్రమంలో ఉద్యోగులు అనారోగ్యంకు గురైనప్పుడు తోటి ఉద్యోగులు వ్యవహరించాల్సిన తీరు, తీసుకోవల్సిన జాగ్రత్తల పట్ల తీసుకోవాల్సిన విషయంలో అధికారులు కేటికే 1వ గని ఆవరణలో బుధవారం మాక్ డ్రిల్ నిర్వహించారు. గనిలో అస్వస్థతకు గురైన కార్మికులకు ప్రధమ చికిత్స నిర్వహించాల్సిన విధానంను ఏరియా ఆసుపత్రి డాక్టర్ రవికుమార్ వివరించారు. గనిలో ఉద్యోగులు అస్వస్థతకు గురైనప్పుడు ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం వహించరాదని గని మేనేజర్ వెంకట్రావ్ తెలిపారు. కొద్దిపాటి నిర్లక్ష్యం ప్రాణాంతకం కాగలదని అన్నారు. ఈ కార్యక్రమంలో రక్షణాధికారి విష్ణువర్ధన్‌రెడ్డి, సంక్షేమాధికారి ఎస్ సాధన్ పాల్గొన్నారు.

## నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించిన ఎస్పీ

భూపాలపల్లి, నవంబర్ 09, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న పోలీస్‌స్టేషన్ భవన నిర్మాణ పనులను బుధవారం జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి పరిశీలించారు. భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సంబందిత శాఖ అధికారులను ఆదేశించారు. కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, మహాదేవ్‌పూర్ సీఐ కిరణ్, పలిమెల ఎస్‌ఐ అరుణ్ పాల్గొన్నారు.



## ధాన్యం సేకరణపై ఉన్నత స్థాయి సమీక్ష

భూపాలపల్లి, నవంబర్ 09, ప్రభాతవార్త

ధాన్యం సేకరణ వానాకాలం 2022-23 సంవత్సరంపై బుధవారం సమీక్ష సమావేశం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా సంయుక్త కలెక్టర్ కూరాకుల స్వర్ణలత, జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి వాజిద్ అలీ, జిల్లా వ్యవసాయాధికారి విజయభాస్కర్, జిల్లా సహకార శాఖాధికారి మద్దిలేటి, డిఎం సివిల్ సప్లయ్ అధికారి రాఘవేందర్‌లతో పాటు జిల్లాలోని వ్యవసాయాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమీక్షలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద బ్యానర్లు ప్రదర్శించాలని, రైతులకు నీడ కోసం టెంట్, మంచి నీటి సదూపాయం కల్పించాలని, మహిళా రైతులకు తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, ప్యాడీ క్లీనర్స్, టార్పాలిన్, తేమ మీటర్లు, ఎలక్ట్రిక్ కాంటాలను ఏర్పాటు చేయాలన్నారు. తేమ శాతంను ప్రతి రోజు రిజిష్టర్‌లో నమోదు చేయాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు జారీ చేసిన టోకెన్ల నాణ్యత క్రమంతో కొనుగోలు చేయాలని, తేమ శాతం 17 ఉన్న ధాన్యంను కాంటా వేయాలని, శాంపిల్ తీసి రైతు పేరు, తేదిని నమోదు చేయాలని, కాంటా వేసిన ధాన్యంను ట్యాగింగ్ చేసిన మిల్లుకు వెంటనే పంపాలని సూచించారు.



## నియామకాలను చేపట్టాలని పోస్ట్‌కార్డు ఉద్యమం

కోల్‌బెల్ట్, నవంబర్ 09, ప్రభాతవార్త




విద్యాశాఖలోని సమగ్ర శిక్ష నియామకాల సాధనకై స్పెషల్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపు మేరకు పోస్ట్‌కార్డు ఉద్యమంను చేపట్టారు. భూపాలపల్లి పట్టణంకు చెందిన అసిస్టెంట్ ప్రోగ్రామర్ జి హేమలత బుధవారం పోస్ట్‌కార్డులను పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న 704 సమగ్ర శిక్ష అభియాన్ పోస్టులను భర్తీచేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం 2019లో ఐదు విభాగాల 704 పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేసి రాత పరీక్ష నిర్వహించి 2020లో అభ్యర్ధులకు ర్యాంకు కార్డులను ఇచ్చిందన్నారు. 2022 మార్చిలో నియామక ప్రక్రియకు సంబందించి షెడ్యూల్ విడుదల చేసినప్పటికి ఇప్పటి వరకు చేపట్టలేదన్నారు. మూడేళ్లుగా జాప్యం చేసు _న్నందున పోస్ట్‌కార్డు ఉద్యమం ద్వారా తెలంగాణ ప్రభుత్వంకు నిరసన తెలుపుతున్నట్లు వెల్లడించారు.

# ఒప్పందాలను అమలు చేయటంలో యాజమాన్యం నిర్లక్ష్యం

-సీఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మంద నరసింహారావు

భూపాలపల్లి, నవంబర్ 09, ప్రభాతవార్త

పోరాటాల ద్వారా సాధించుకున్న అగ్రిమెంట్‌లను ఇప్పటి వరకు సింగరేణి యాజమాన్యం అమలు చేయటంలో పూర్తిగా విఫలం అయిందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు ఆరోపించారు. పట్టణంలోని శ్రామిక భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోరాటం చేసి సాధించుకున్న ఒప్పందాలను మరోక పోరాటం ద్వారా సాధించుకోవాల్సిన పరిస్థితి సింగరేణిలో నెలకొందన్నారు. ప్రధానంగా సింగరేణి కార్మికుల పేర్ల మార్పిడి, డిపెండెంట్ వయస్సు 35 నుండి 40 సంవత్సరాలకు పెంపు, అండర్ గ్రౌండ్‌లో అన్‌ఫిట్ అయిన సర్ఫేస్‌కు వచ్చిన మైనింగ్, టెక్నికల్, ఈపీ ఆపరేటర్లకు సూటబుల్ జాబ్ ఇవ్వటం లేదని, కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ పెంపు, అదే విధంగా వారికి వైద్య సదూపాయం వంటి అనేక



అగ్రిమెంట్‌లను చేసుకున్న సింగరేణి సంస్థ సర్క్యులర్‌ను జారీ చేయటంలో జాప్యం చేస్తుందని అన్నారు. తక్షణమే ఒప్పందాలను అమలు చేయని పక్షంలో కార్మికులు మరో మారు సమ్మెకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందని ఇందుకు సింగరేణి యాజమాన్యం భాద్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. వేతన ఒప్పందం అలస్యం జరిగేందుకు కేంద్ర ప్రభుత్వం, డీపీ గైడ్‌లైన్స్ ఆటంకంగా మారాయని, వాటి మార్పు కొరకు మరో పోరాటానికి సిద్దం కావాలని కార్మికులను కోరారు. సొంతింటి కల విషయంలో సీఎం ఇచ్చిన హామీ మేరకు అమలు చేసేందుకు సిఐటియు ఆద్వర్యంలో సీఎంను కలిసేందుకు అన్ని ఏరియాల నాయకత్వం సిద్దం అవుతుందని, ఈ విషయంలో సీఎం స్పందించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేటీకరణ పేరుతో అనేక బ్లాకులను గుత్తేదారులకు అమ్మేందుకు టెండర్లు పిలిచిందని, ఈ విధానం వలన బొగ్గు పరిశ్రమ మను గడకు ముప్పువాటిల్లుతుందని, వెంటనే కేంద్రం ఈ నిర్ణయంను ఉపసంహరించుకోని పక్షంలో ఈనెల 12న ప్రధానమంత్రి పర్యటనను సింగరేణి కార్మికుల సహాయంతో అడ్డుకుంటామని ప్రకటించారు. ఈనెల 12న రాష్ట్ర వా ృప్తంగా నిరసన కార్యక్రమాలను చేపట్టి బీజేపి ప్రభుత్వం వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తామని వెల్లడించారు. తెలంగాణలో బీజేపీని గెలిపిస్తే ఆదాయపు పన్ను మాఫీ చేస్తామని ప్రకటించారని అందుకు అనుగుణంగా వారు ఎటువంటి ప్రయత్నాలు చేయకుండా కార్మికులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో బ్రాంచీ కార్యదర్శి కంపేటి రాజయ్య, నాయకులు తొగరి శ్రీనివాస్, మాతంగి రమేష్, బోగి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో బొడ్రాయి పున:ప్రతిష్టాపన చేస్తాం

### - ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

*మహబూబాబాద్, నవంబర్ 09, ప్రభాతవార్త:*

గత కొన్ని సంవత్సరాల క్రితం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పాత బజార్ ప్రాంతంలో బొడ్రాయి ఉండడం జరిగిందని, దానిని వేణుగోపాల స్వామి దేవస్థానం సమీపంలో అందరి సహకారంతో బొడ్రాయిని పున:ప్రతిష్టాపన చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని నూతన బొడ్రాయి నిర్మాణానికి వివిధ దేవాలయాల అర్చకులు, సంఘాల నాయకులు, ప్రజలతో చర్చించి హద్దులు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, నాయకులు పర్కాల శ్రీనివాస రెడ్డి, చిట్యాల జనార్ధన్, మాలె నాగేశ్వరరావు, ప్రతాపుని పాండురంగయ్య, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.



## మూడేళ్లయినా మూడు కోట్ల జంక్షన్ అభివృద్ధికి నోచుకోలేదు

### - సిపిఐ ఆధ్వర్యంలో వినూత్న నిరసన

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, నవంబర్ 09, ప్రభాతవార్త:*



జిల్లా కేంద్రంగా, మున్సిపాలిటీగా మహబూబాబాద్ ఏర్పడినప్పటికీ అభివృద్ధి పనులలో జాప్యం జరుగుతుందని దానిలో భాగంగా మూడు కోట్ల జంక్షన్ అభివృద్ధికి పాలకులు మూడేళ్లయినా జరగడం లేదని, సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్ ఆరోపించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మూడు కోట్ల జంక్షన్‌లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెండు కోట్ల నిధులతో కోర్టు నుండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు సిసి, మురికి కాలువలు, రోడ్డుకు ఇరువైపులా చేస్తామని ఇప్పటివరకు నిర్మాణం పూర్తి చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా నిర్మాణ పనులు చేపట్టి అభివృద్ధి చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సామలక్ష్మి, వీరవెల్లి రవి, సాంబయ్య, అంజయ్య, యాకమ్మ, పద్మ, వెంకన్న, పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థల మితిమీరిన జోక్యాన్ని నివారించాలి

### - ఉపాధ్యాయ సంఘాల డిమాండ్

*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 09, ప్రభాతవార్త:*

జిల్లాలో విద్యాశాఖ ద్వారా నిర్వహించే అనేక కార్యక్రమాలలో స్వచ్ఛంద సంస్థ జోక్యం మితిమీరుతుందని దానిని నివారించాలని బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశాఖాధికారి ఎండి అబ్దుల్‌హైకి ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఇటీవల వందేమాతరం ఫౌండేషన్ అనే సంస్థకు అప్పగించడం సరికాదని ఉపాధ్యాయులను, నిధులను, వనరులను ఉపయోగించుకుంటూ విద్యార్థులకు శిక్షణ ఇస్తూ జిల్లా విద్యాశాఖకు సంబంధించిన పనులను ఆ సంస్థ పనిచేయటమేమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇలాంటి ఆలోచనను విరమించుకోవాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయుల సంఘాల నాయకులు లచ్చిరాం, రఘునందన్ రావు, బద్రీనారాయణ, సతీష్ రెడ్డి, సుంచు శ్రీశైలం, విష్ణువర్ధన్ రెడ్డి, మల్లారెడ్డి, యాకూబ్, సుధాకర్, విజయ్ కుమార్, రమేష్, మైసా శ్రీనివాస్, శంకర్, బొల్లం శ్రీనివాస్, బల్లాష్ట రమేష్, సమ్మెట వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.



## ప్రజల కోసం ప్రాణాలిచ్చిన అమరవీరులను స్మరించుకుందాం

### - సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి పాయం చిన్నచంద్రన్న

*మహబూబాబాద్ అగ్రికల్చర్, నవంబర్ 09, ప్రభాతవార్త:*

భూమి కోసం, భుక్తి కోసం ఈ ప్రాంత పేద ప్రజల సంక్షేమం కోసం దోపిడీ, పెత్తందార్లకు వ్యతిరేకంగా పోరాడి హక్కుల సాధన కోసం అమరులైన వారి జ్ఞాపకాలను స్మరించుకోవాలని సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి పాయం చిన్నచంద్రన్న అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయం సమీపాన రంగదాసు స్థూపం, ఆర్టీసీ బస్టాండు మాధవన్న స్థూపం వద్ద ఈ నెల 1 నుండి 9 వరకు నిర్వహించిన అమర వీరుల సంస్మరణ ముగింపు సభలో భాగంగా ఆయన మాట్లాడుతూ భారత విప్లవోద్యమంలో వేలాదిమంది తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారని అందులో చంద్ర పుల్లారెడ్డి, మాధవన్న, సురేషన్న, రాయల సుభాష్ చంద్రబోస్, తరిమిళ్ల నాగిరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, పైలా వాసుదేవరావు, మందాడ నారాయణ స్వామి, దొరన్న, ఎల్లన్న, పాలడుగుల కృష్ణ, గుగ్గిళ్ల లక్ష్మన్న, మురళి, గణేష్, ముష్మ, కాంచనపల్లి అమరులయ్యారని వారి జ్ఞాపకాలను స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జగ్గన్న, కొత్తపల్లి రవి, బిల్లకంటి సూర్యం, ఉమ్మగాని సత్యం, పూనం ప్రభాకర్, కె. భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, పైండ్ల యాకయ్య, ఇరుగు అనిల్, రంగయ్య, పాపా రావు, కొమురయ్య, శంకరయ్య, సైదులు, తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుల హక్కులు పోరాటాలతోనే సాధ్యం

### - ముగిసిన కార్మిక రంగ రాష్ట్ర మహాసభలు

### - సిఐటియు జాతీయ ఉపాధ్యక్షులు సాయిబాబా

*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 09, ప్రభాతవార్త:*

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ రంగాలలో పని చేస్తున్న కార్మికుల సంక్షేమ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తున్నారని హక్కులను సాధించుకోవాలంటే పోరాటాల ద్వారానే సాధ్యమవుతుందని తెలంగాణ బిల్డింగ్ అదర్స్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు, సిడబ్ల్యూఎఫ్ఐ) జాతీయ ఉపాధ్యక్షులు సాయిబాబా అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని (శీలం సత్యం నగర్) ఏబి గార్డెన్‌లో రెండు రోజుల పాటు నిర్వహించిన రాష్ట్ర 3వ మహాసభలు ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం కోసం అనేక కుట్రలు పన్నుతుందని, దీంతో వేలాదిమంది కార్మికులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇలాంటి సమయంలో కార్మికులంతా ఏకమై హక్కుల కోసం పోరాడి సాధించుకోవాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు ద్వారా వచ్చే నిధులను విడుదల చేయకుండా ప్రమాద వశాత్తు చనిపోయిన కార్మికుల కుటుంబాలను ఆదుకోవడంలో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘాల నాయకులు, కార్మికులు, పాల్గొన్నారు.




## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

### - ఎంపీపి గుగులోతు అరుణ

*మరిపెడ, నవంబర్ 09, ప్రభాతవార్త:*

పౌష్టికాహారం తీసుకోవడం ద్వారానే చిన్నపిల్లలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఎంపీపి గుగులోతు అరుణ రాంబాబు అన్నారు. బుధవారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఆడిటోరియంలో మరిపెడ సిడిపివో శిరీష



అధ్యక్షతన మండలంలోని 23 గ్రామాలలోని లోప పోషణ గల పిల్లలను ఏవిధంగా మెరుగు పరుచుకునే విధానంపై సర్పంచులకు, కార్యదర్శులకు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, ఏడబ్ల్యూటికు అవగాహణ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలు ఎత్తుకు తగ్గ బరువు, వయస్సుకు తగిన బరువు ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. ఎత్తుకు తగిన బరువు లేని పిల్లలను ప్రభుత్వం ఎస్ఎస్ఎఫ్‌పి అనే కార్యక్రమం ద్వారా పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి వారి ప్రత్యేక శ్రద్ధ చూపుతారన్నారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లలు ప్రభుత్వం అందించే సమతుల్య ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్యాధికారి రవి, మండల ప్రత్యేకాధికారి డా॥ సుధాకర్, ఎంపీడీవో ధన్‌సింగ్, కమీషనర్ సత్యనారాయణ రెడ్డి, సూపర్వైజర్లు పద్మ, విజయ, ఆర్. విజయ, పాల్గొన్నారు.

## సన్మాన అహ్వాన పత్రం విడుదల

*గార్ల, నవంబర్9 ప్రభాతవార్త:*

గార్ల వాస్తవ్యులు, మానవసేవయే మాధవసేవగా నమ్మిన సమాజ సేవకు అంకితమైన మానవతావాది, సామాజిక సేవాతత్పరుడు, ఆదిభిక్షువుడు అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ అన్నం శ్రీనివాసరావు సన్మాన అహ్వాన పత్రంను స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రూపన్ గోవిందరావు బుధవారం కళాశాలలో అధ్యాపకులతో కలిసి విడుదల చేశారు. ఈనెల 11న ఉదయం గం10.30లకు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో జిల్లా కలెక్టర్ శశాంక, జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బాణోత్ హరిసింగ్‌నాయక్ ముఖ్య అతిధులుగా పాల్గొని సన్మానం చేయనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రముఖులు, వివిధ పార్టిల నాయకులు, ప్రతిఒక్కరు విధిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



ప్రభుత్వ జూనియర్ కళాశాల,
గార్ల, మహబూబాబాద్ జిల్లా.

[illegible]

ప్రభుత్వ జూనియర్ కళాశాల, గార్ల,
మహబూబాబాద్ జిల్లా. సెల్: 9866878441

## కుటుంబ పోషణ కోసం కూలీకి వెళ్తున్నా

### ఇది ఓ సర్పంచ్ ఆవేదన

*దంతాలపల్లి, నవంబర్ 09, ప్రభాతవార్త*

గత సర్పంచ్ ఎన్నికలలో దంతాలపల్లి గ్రామంలో ఎస్సీ రిజర్వేషన్ కావడంతో గ్రామ ప్రజలు తమపై ఎంతో నమ్మకం ఉంచి సర్పంచ్‌గా ఎన్నుకున్నారని సర్పంచ్ దర్శనాల సుశ్మిత తెలిపారు. బుధవారం మండలంలోని దంతాలపల్లి గ్రామ సర్పంచ్ దర్శనాల సుశ్మిత మాట్లాడుతూ తను అధికార టీఆర్ఎస్ పార్టీలోనే ప్రజాప్రతినిధిగా ఎన్నిక కావడం జరిగిందని, మా పార్టీలోని కొంతమంది నేను మంత్రి సత్యవతి రాథోడ్ వర్గానికి చెందిన వ్యక్తిననే కక్ష్యతో గతంలో నేను చేసిన గ్రామాభివృద్ధి పనులకు బిల్లులు రాకుండా అధికారులపై ఒత్తిడి తీసుకువస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఎన్నికల సమయంలో చేసిన అప్పులు తీర్చడం కోసం, కుటుంబాన్ని పోషించుకోవడం కోసం తప్పని పరిస్థితులలో రోజువారి కూలీ పనులకు పోవడం జరుగుతుందని తెలిపారు. నేను దంతాలపల్లి గ్రామంలో ఒక దళిత కుటుంబంలో జన్మించి మేజర్ గ్రామ పంచాయితీ అయిన దంతాలపల్లికి సర్పంచ్‌గా ప్రజలు తనను ఎన్నుకోవడమే చేసిన నేరమా అని ఆవేదన చెందారు. టీఆర్ఎస్ పార్టీలో నేను కూడా తనతో పాటు తన కుటుంబ సభ్యులు కీలక పాత్ర పోషించడం జరుగుతుందని, ఇలాంటి సమయంలో మా పార్టీలోని కొంతమంది తనను మానసికంగా ఇబ్బంది పెటడం సరికాదన్నారు. ఇప్పటకైనా పార్టీ అధిష్టానం ఆలోచించి నా సమస్యకు పరిష్కారం చూపాలని సర్పంచ్ సుశ్మిత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## 15న సెమినార్‌ను విజయవంతం చేయండి : వ్యవసాయ కార్మికసంఘం

*నెల్లికుదురు,నవంబబర్ 9,ప్రభాతవార్త*

గ్రామీన ఉపాధిహామీ చట్టం అమలు-సవాళ్ళు అనే అంశంపై తెలంగాణ వ్యవసాయ కార్మకసంఘం ఆధ్వర్యంలో 15న రవీంద్రభారతి హైద్రాబాద్‌లో చేపట్టిన సెమినార్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా సంఘం సహాయ కార్యదర్శి పెరుమాండ్ల తిలక్‌బాబు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో సెమినార్‌కు సంబదించిన గోడ ప త్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్రంలో ఉన్న బిజేపి ప్రభుత్వం ఎన్నో ప్రభుత్వ రంగాలను ప్రవేట్‌పరం చేయడంతో కార్మీకులు రోడ్డుపాలు అవుతున్నారన్నారు. ఉపాధిహామితో గ్రామీణ ప్రజలకు అండగా ఉన్న ఉపాధిహామి పథకాన్ని బిజేపి ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చినతరువాత పట్టించుకోకపోవడంతో ఉపాధికూలీలు ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. ఉపాధిహామీకి సంబందించిన పలు అంశాలపై జరుపుకునే సెమనార్ కార్యక్రమానికి తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాములు, కారెం రవి, బిక్షపతి, లక్ష్మి, సోంమ్లా పాల్గొన్నారు



## కుటుంబ భరోసా అభినందనీయం : ఎంపిడిఓ సత్యనారాయణరెడ్డి

*నర్సింహులపేట,నవంబర్ 9,ప్రభాతవార్త*

ఫోటో గ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో పోటోగ్రాఫర్ల కుటుంబాల పోషణకు మేమున్నామంటూ కుటుంబ భరోసా పథకం పెట్టడం అభినందనీయమని స్థానిక ఎంపిడిఓ సత్యనారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఫోటోగ్రాఫర్ల సంఘం మండల అధ్యక్షులు నగేష్ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రాఫర్లసంఘం తలపెట్టబోయ్యే ఫోటో ట్రెడ్ ఎక్స్పోఫోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ... ఈ నెల 18,19 తేదిల్లో హైద్రాబాద్‌లో నిర్వహించబోయే ఫోటో ట్రెడ్ ఎక్స్పో కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుండి పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నీలం రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్నచారి, చెన్నయ్య, ంవీందర్, సంతోష్ , శ్రీనివాస్, చారీ, సుమన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన ఉండాలి

*పెదవంగర, నవంబర్ 09, ప్రభాతవార్త*

సమాజంలో ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన ఉండాలని న్యాయపరమైన అవగాహన ప్రతి గ్రామాన్ని చేరాలని పేద ప్రజలకు సామాన్యులకు క్వాలిటీ లీగల్ ఎయిడ్ అందేలా చూడాలని తొర్రూరు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ, లీగల్ కౌన్సిల్ మైలపాక అనిల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ ఆవరణలో

మండలాభివృద్ధి చైర్మన్ రామచంద్రయ్య శర్మ అధ్యక్షతన న్యాయసేవా దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ న్యాయాన్ని ధిక్కరించే అధికారం ఎవరికీ లేదని పేద ప్రజలకు చట్టపరమైన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, న్యాయవాది నాగరాజు, సర్పంచ్ భీమా నాయక్, ఉపసర్పంచ్ రాము, ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు భిక్షపతి, లింగమూర్తి, జగదీష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## ఎఫ్ఎల్ఎన్ ద్వారా విద్యాబోధనకు ఆటంకం

*పెదవంగర, నవంబర్ 09, ప్రభాతవార్త*

విద్యార్ధులకు, బోధనకు దూరం చేసే దిశగా ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం ఉందని టిపిటిఎఫ్ మండలాధ్యక్షులు చిక్కాల సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు సోమారపు ఐలయ్యలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ జిల్లాలో నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం ద్వారా విద్యాబోధనకు సమయం లేకుండా చేస్తూ వివిధ రకాల పాఠ్యాంశ ప్రణాళికలను ప్రవేశపెడుతున్నారని దీంతో విద్యార్ధులకు విద్యను దూరం చేసే ప్రమాదముందన్నారు. ఈ విధానాన్ని ప్రభుత్వం పరిశీలించి ఉపాధ్యాయులకు బోధనలో స్వేచ్ఛా వాతవరణాన్ని కల్పించాలని, ఆర్థిక వనరులు కల్పించి మానసికానందానికి దూరం కాకుండా చూడాలని కోరారు.



## అభివృద్ధికి దాతల సహాకారం అభినందనీయం

*నర్సింహులపేట,నవంబర్ 9,ప్రభాతవార్త*

పాఠశాల అభివృద్ధికి దాతల సహాకారం అభినందనీయమని పెద్దనాగారం కాంప్లెక్సు ఎచ్ఎం సికందర్ తెలిపారు. బుధవారం మండలంలోని ఎంపిపిఎస్ గోపతండ పాఠశాలలో ఉపసర్పంచ్ రాజేందర్, వార్డు సభ్యులు అప్పారావు ఆధ్వర్యంలో పాఠశాలకు రూ.16వేల విలువేవ కలర్ జిరాక్సు ప్రెంటర్‌ను భహుకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆజ్మీర లక్ష్మి, ఎచ్ఎం చంద్రకళ, ఉపాద్యాయురాలు స్వప్న, సిఆర్‌పి నాగేశ్వర్‌రావు, అంగన్‌వాడీ సిబ్బంది సంధ్య తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన సిఐ బాలక్రిష్ణ

*మహబూబాబాద్, నవంబర్ 09, ప్రభాతవార్తః*

2013 బ్యాచ్ ఎస్ఐ విధుల్లోకి చేరిన బాలక్రిష్ణ సిరిసిల్ల, కరీంనరగర్ సిసిఎస్, గంగారం, ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లాలో ఉమెన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ విధులు నిర్వహించి పదోన్నతిలో అదే పోలీస్ స్టేషన్‌లో సిఐగా విధులు నిర్వహిస్తున్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో సిఐ బాలక్రిష్ణ జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చారు.



## మాకు న్యాయం చేయండి

*బచ్చన్నపేట, నవంబర్ 9, ప్రభాతవార్త*

కోర్టు తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చినప్పటికి, మా భూమిలోకి వెళ్లకుండా బెదిరింపులకు గురిచేస్తున్నారంటూ మండలంలోని పోచన్నపేట



గ్రామానికి చెందిన కంసాని వసుమతి, జయపాల్‌రెడ్డిలు ఆవేదన వ్యక్తం చేశారు. బుదవారం స్థానిక రెవిన్యూ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ తమ కూతురు కదిరే అలేఖ్య పేరిట గతంలో రెండు ఎకరాల భూమి రిజిస్ట్రేషన్ చేశామన్నారు. అలాగే కుసాని మహిపాల్‌రెడ్డి పేరిట 1 నుండి 7 ఎకరాలు, జయపాల్‌రెడ్డి పేరిట 0-09 ఎకరాల భూమి ఉందని, గతంలో దానిపై కొందరు వివాదం రాజేయగా, కోర్టుకు వెళ్లినట్లు తెలిపారు. దీంతో సివిల్, జిల్లా కోర్టులు తమకు అనుకూలంగా తీర్పులిచ్చాయని, డిక్రీ ఉత్తర్వులు జారి చేయడం జరిగిందన్నారు. తమ భూబిపై పూర్తి హక్కులు ఉన్నప్పటికి, స్థలంలోకి వెళ్లకుండా తిరుమల్‌రెడ్డి, అనే వ్యక్తి అడ్డగిస్తున్నాడని తెలిపారు. రెవిన్యూ, పోలీస్, అధికారులు తమ కుటుంబానికి న్యాయం చేయాలని లేకుంటే ఆత్మహత్యలే శరణ్యమంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈవిషయంపై రెవిన్యూ అధికారులను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నట్లు తెలిపారు.

## కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని సందర్శించిన జీసీడీవో

*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబర్ 9, ప్రభాతవార్త*

నమిలిగొండ గ్రామ శివారున గల కస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయాన్ని జీసీడీవో గౌషియా బేగం బుదవారం సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదుల, వంటగదిని, ఆహార శుభ్రతను పరిశీలించారు. వంట గదిలో నిల్వ ఉన్నటువంటి వంట దినుసులను పరిశీలించి నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నారా లేదా అనే విషయాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో స్వయంగా భోజనం చేసి భోజనం బాగుందని కితాబు ఇచ్చారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ విద్యాలయంలో విద్యార్థులకు మౌళిక వసతుల, భోజన విషయంలో ఎల్లప్పుడు ఇదే విధంగా శుభ్రతను పాటించాలని సిబ్బందికి సూచించారు.

# ఏజెన్సీ సర్టిఫికెట్ల జారీపై విచారణ చేపట్టాలి

గూడూరు, నవంబర్ 9, ప్రభాతవార్త



గూడూరు మండలంలో ఏజెన్సీ సర్టిఫికెట్ల జారీ వ్యవహారంపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలని ఎన్టీవిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బానోతు రామన్ననాయక్ డిమాండ్ చేసారు. ఈ మేరకు బుధవారం గూడూరు మండలాన్ని సందర్శించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ అభిలాషఅభినవ్‌కు ఆయన వినతిపత్రం అందజేసారు. ఏజెన్సీ సర్టిఫికెట్ల జారీలో అవకతవకలు చోటు చేసుకుంటున్నాయని, ఎలాంటి విచారణలు, పూర్వ ధృవీకరణ పత్రాలు పరిశీలించకుండా, గిరిజన ఆచార వ్యవహారాలను పరిగణనలోకి తీసుకోకుండా, కుల పెద్దల సాక్షా ్యలు లేకుండా ఏజెన్సీ సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారని వినతిపత్రంలో ఆరోపించారు. సర్టిఫికెట్ల జారీలో పెద్ద మొత్తంలో డబ్బులు చేతులు మారుతున్నాయని, డేటాఫ్‌బర్త్, నాన్‌క్లియరెన్సు సర్టిఫికెట్ల జారీ విశయంలో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతున్నదని ఆరోపించారు. ఈ వ్యవహారాలపై విచారణ జరిపి భాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని రామన్ననాయక్ వినతిపత్రంలో విజ్ఞప్తి చేసారు.




## 11న కొత్తగూడలో ఆయుష్ వైద్య శిభిరం

గూడూరు, నవంబర్ 9, ప్రభాతవార్త

కొత్తగూడ మండల కేంద్రంలో ఈనెల 11న ఆయుష్ వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ నిరంజని తెలిపారు. ఆయుష్‌గ్రామ్ కార్యక్రమం క్రింద నిర్వహించనున్న ఈ వైద్య శిబిరంలో ఆయుర్వేదం, యునాని, హోమియో వైద్యం గురించి అవగాహన కలిగించడంతో పాటు శిబిరాన్ని సందర్శించిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేయనున న్నట్లు తెలిపారు. జిల్లాలో ఉన్న 10 ఆయుర్వేద డిస్పెన్సరీలు, 5 హోమియో, 4 యునాని డిస్పెన్సరీలతో పాటు ఒక యోగా డిస్పెన స్ర రీ నిర్వహించడం జరుగుతున్నదని, ఆయుష్ వైద్యాన్ని ప్రజలు సది ్వనియోగం చేసుకునే దిశగా మెడికల్ క్యాంపుల ద్వారా అవగాహన కలిగిస్తునా ్నమని తెలిపారు. కొత్తగూడలో నిర్వహించనున్న ఆరోగ్యశిబిరాన్ని ఏజెన్సీ వాసులు సద్వినియోగం చేసుకోవాలని కోఆర్డినేటర్ నిరంజని కోరారు.

## ప్రతి లంబాడ కుటుంబానికి గిరిజన బంధు ఇవ్వాలి

గూడూరు, నవంబర్ 9, ప్రభాతవార్త



నిరుపేద స్థితిలో ఉన్న ప్రతి లంబాడ గిరిజన కుటుంబానికి గిరిజన బంధు అమలు చేయాలాలని ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసునాయక్ డిమాండ్ చేసారు. గూడూరులో బుధవారం జరిగిన మండల ఎల్‌హెచ్‌పిఎస్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ర ్టంలో లంబాడీల హక్కుల కోసం గత 26 సంవత్సరాలుగా సుధీర్ఘంగా ఎల్‌హెచ్‌పిఎస్ చేస్తున్న పోరాటాల ఫలితంగా తండాలు ప్రత్యేక పంచాయతీలుగా అభివృద్ధి చెందాయని, గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ సాధించుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అనేక మంది లంబాడ గిరిజనులు పేదరికంలో మగ్గుతున్నారని, బ్రతుకుదెరువు కోసం పట్టణ ప్రాంతాలకు వలస కూలీలుగా, తాపీ మేస్త్రీలుగా వెళ్లి దుర్భర జీవితాలు గడుపుతున్నారన్నారు. ఇలాంటి వారి స్థితిగతులను పరిగణనలోకి తీసుకొని ప్రతి కుటుంబానికి గిరిజనబంధు అమలు చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు దారావత్ కీర్యా, వాంకుడోతు వాల్య, భూక్య సుందర్, తేజావత్ పూల్‌సింగ్, గుగులోతు బాలు, వాంకుడోతు రాము, రవి, బానోతు బాన్య, బాదావత్ మంగ్య పాల్గొన్నారు.



## భూ ఆక్రమణలపై విచారణ జరిపించాలి

కేసముద్రం, నవంబర్ 9, ప్రభాతవార్త

అక్రమంగా ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొని వాటిలో శాశ్వత నిర్మాణాలు చేపడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్, సిపిఐ పార్టీల నాయకులు డిమాండ్ చేసారు. మండలంలోని కోరుకొండపెల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ దందాపై తహసిల్ కార్యాలయంలో బుధవారం ఆ పార్టీల నాయకులు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరుకొండపల్లి గ్రామ శివారులోని సర్వే నంబర్లు 51, 52, 53లలో గత టిడిపి ప్రభుత్వ హయాంలో పేదలకు ఇంటి స్థలాలను కేటాయించిందని, ఇందులో కొన్ని ప్లాట్లను భవిశ్యత్తు అవసరాల నిమిత్తం వదిలేసారని అన్నారు. అయితే ఆ స్థలంలో ప్రస్తుతం స్థానిక అధికారపార్టీ ఎంపిటిసి గుజ్జునూరి రాజు తన అధికార బలంతో షెడ్డు నిర్మాణం చేపట్టాడని ఆరోపించారు. అధికారులు తక్షణమే స్పందించి సదరు షెడ్డు నిర్మాణాన్ని తొలిగించి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సిపిఐ నాయకులు దస్రునాయక్, చొప్పరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో ఎటిఎ ఆవిర్భావ దినోత్సవం

గూడూరు, నవంబర్ 9, ప్రభాతవార్త



ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ 11వ ఆవిర్భావ దినోత్సవాన్ని గూడూరులో బుధవారం నిర్వహించారు. ఈమేరకు ఆ సంఘం మండలశాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని కొమురంభీంనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంఘ నాయకులు ఎటిఎ జెండాను ఆవిష్కరించారు. ఆదివాసీ పోరాట యోధుడు కొమురంభీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదివాసీ ఉపాధ్యాయుల సంక్షేమం, హక్కుల కోసం పదేళ్లుగా తమ సంఘం పోరాడుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎటిఎ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి మూతి భద్రి, జిల్లా అధ్యక్షుడు పెనుక ప్రభాకర్, మండల అధ్యక్షుడు ముయ్యబోయిన వెంకన్న, రేగ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ సొసైటీ లీగ్‌కు ఎహెచ్‌ఎస్ విద్యార్థులు

గూడూరు, నవంబర్ 9, ప్రభాతవార్త

మండలంలోని సీతానాగారం గిరిజన బాలుర ఆశ్రమోన్నతపాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ ప్రదరి ్శంచి ఇంటర్ సొసైటీ లీగ్ క్రీడోత్సవాలకు ఎంపికయ్యారు. ఈమేరకు బుధవారం హెచ్‌ఎం గాంగునాయక్ ఆధ్వర్యంలో ఎహెచ్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ విద్యార్థులను అభినందించారు. గత నెలలో ఏటూరునాగారంలో నిర్వహించిన గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాల విద్యార్థులకు సంయుక్తంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలలో తమ పాఠశాలకు చెందిన ఎం.సతీష్, ఎం.హర్షత్‌దొరలు రని ్నంగ్, కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబరచి ఈనెల 27 నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్ సొసైటీ లీగ్‌కు ఎంపిక య్యారని హెచ్‌ఎం తెలిపారు. ఈ పోటీల్లో కూడా తమ ప్రతిభ ప్రదర్శించి మెడల్స్ సాధించాలని కోరారు. ఉపాధ్యాయ బృందం శంకరయ్య, సుధాకర్‌రెడ్డి, రవి, పరుశురాములు, మురళి, రాజేందర్, ప్రభాకర్, నాగయ్య, సాంబయ్య, రమణ, సక్కుబాయి, అరుణ పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

రాయపర్తి, నవంబర్ 9, ప్రభాతవార్త

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమతంగా ఉండాలని పెరికవేడు గ్రామ సర్పంచ్ చిన్నాల తారా రాజబాబు గ్రామంలో తెలంగాణ తల్లి సెంటర్లో 5కే రన్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు ఫోన్లు చేసి ఓటీపీలు బ్యాంక్ ఖాతా వివరాలను అడిగితే చెప్పవద్దన్నారు. చెప్పే బ్యాంక్ ఖాతాల్లోని డబ్బులను సైబర్ నేరగాళ్లు కాజేస్తారని తెలిపారు. ప్రజలను సైబర్ నేరాలపై అప్రమత్తం చేయడం కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 13న వర్దన్నపేటలో సైకిల్ రన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు నిమ్మల కుమార్, కంచర్ల రవీందర్, పంచాయతీ కార్యదర్శి అజ్మీర వెంకటేష , గ్రామస్తులు బొమ్మెర వీరన్న, ఎండి అంజద్‌పాషా, గ్రామ యువత నిమ్మల అనిల్, రాసాల రాకేష , ఊగ ప్రశాంత్, నిమ్మల మదు, పట్ల శివ, అబ్బోజు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శ

కేసముద్రం, నవంబర్ 9, ప్రభాతవార్త



మండలంలోని వివిధ గ్రామాలలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ బుధవారం పరామర్శించారు. మండలంలోని ఉప్పరిపల్లి గ్రామ వార్డు సభ్యుడు కంచ కట్టయ్య తండ్రి రాములు మృతి చెందగా వారి కుటుంబ సభు ్యలను పరామర్శించి రూ.5వేల నగదు అందజేసారు. ఇదే గ్రామానికి చెందిన కోపని సుగుణ బుధవారం మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను కూడా పరామర్శించిన ఎమ్మెల్యే దహన సంస్కారాల నిమిత్తం రూ.5 వేలు సాయమందించారు. ఎమ్మెల్యే వెంట టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## గుడుంబా తయారి సామాగ్రి పట్టివేత

పర్వతగిరి, నవంబర్ 9, ప్రభాతవార్త

గుడుంబా తయారికి ఉపయోగించే నల్లబెల్లం, పట్టికను పర్వతగిరి పోలీసులు పట్టుకున్న సంఘటన మండలంలోని టూక్యతండా సమీపంలో చోటు చేసుకుంది. ఎస్ఐ దేవేందర్, సిబ్బంది రాజు, బాబురావు, టూక్యతండా సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ఇద్దరు వ్యక్తులు చేనులోకి బస్తా మూటలు ఎత్తుకొని పోతుండగా అనుమానం వచ్చి తనిఖీ చేయగా అట్టి బస్తాలలో నల్లబెల్లం, పట్టిక లభించినట్లు నిందితులు మాలోతు వీరన్న, అజ్మీర బ్రింజిలపై కేసు నమోదు చేసినట్లు, ఈదాడుల్లో నాలుగు క్వింటాల బియ్యం, నాలుగు కిలోల పట్టిక లభించిందని వారు పేర్కొన్నారు.

# పోషణ లోపం లేని జిల్లాగా మార్చాలి

## అడిషనల్ కలెక్టర్ అభిలాషఅభినవ్



**గూడూరు, నవంబర్ 9, ప్రభాతవార్త**

చిన్న పిల్లల్లో పోషణలోపం లేని జిల్లాగా మహబూబాబాద్ జిల్లాను తీర్చిదిద్దడానికి అందరు కలిసికట్టుగా కృషి చేయాలని అడిషనల్ కలెక్టర్ అభిలాషఅభినవ్ కోరారు. ఇందుకు పంచాయత్‌రాజ్, ఐసిడిఎస్, ఆరోగ్యశాఖలు సమన్వయంతో ముందుకు సాగాలని అన్నారు. గూడూరులోని రైతువేదిక భవనంలో బుధవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో 'చిన్నారులలో లోప పోషణ నివారణ' అనే అంశంపై నిర్వహించిన మండల స్థాయి అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామాలలో పోషణలోపంతో భాధ పడుతున్న పిల్లలను గుర్తించి వారిని ఆ లోపం నుండి బయటపేడేసే కార్యక్రమంలో సర్పంచ్‌లు కీలక పాత్ర పోషించాలని కోరారు. కేవలం గ్రామాలలో మౌళిక వనరుల అభివృద్ధి గురించే కాకుండా మానవ వనరుల అభివృద్ధిపై కూడా ధృష్టి సారించి సర్పంచ్‌లు పూర్తి స్థాయిలో కృషి చేయాలని, ప్రతి బుధవారం తమ గ్రామ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి అక్కడ లబ్దిదారులకు సేవలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని పరిశీలించాలన్నారు. పోషణ లోపంతో ఉన్న వారిని గుర్తించి వారికి అవసరమైన పోషకాహారాన్ని ప్రతినిత్యం అందిస్తున్నారా లేదా అన్నది కూడా రిజిష్టర్లలో పేర్కొన్న ప్రకారం తనిఖీలు చేయాలన్నారు. పిల్లల శారీరక ఎదుగుదల, వయసుకు తగిన బరువు పెరుగుదల లెక ్కలను కూడా పరిశీలించాలన్నారు. సర్పంచ్‌తో పాటు పంచాయతి కార్యదర్శి, ఆశ వర్కర్లు కూడా అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లి గర్భిణీలు, బాలింతల ఆరోగ్య పరిస్థితిపై ధృష్టి సారించాలని, పోషకాహారం గురించి అవగాహన కలిగించాలని కోరారు. గ్రామానికి ఒక పెద్దగా ఉన్న సర్పంచ్‌లు అన్ని ప్రభుత్వ పరంగా చేపడుతున్న అన్ని కార్యక్రమాలపై ధృష్టి సారించాలని, రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేసినంత మాత్రాన అది అభివృద్ధి కాదని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహిస్తున్న భవనాలకు ఏవైనా చిన ్నచిన్న మరమ్మతులు అవసరముంటే చేపించాలని, కేంద్రాలలోని వస్తుసామాగ్రి సక్రమ వినియోగానికి అవసరమైన సహకారమందించాలని కోరారు. పోషకాహార లోపం గురించి తీసుకోవాల్సి న జాగ్రత్తల గురించి ప్రతి గ్రామపంచాయతి సమావేశంలో చర్చించాలని, అదొక అజెండాగా పెట్టుకోవాలని ఆదేశించారు. పంచాయతి కార్యదర్శులు తప్పనిసరిగా ఈ అంశం చర్చకు వచ్చేలా చూడాలన్నారు. పిల్లల పోషణలోపం పట్ల తల్లిదండ్రులు కూడా తగిన జాగ్రత్తలు తీసుకునే విధంగా వారికి అవగాహన కలిగించాలని కోరారు. లోప పోషణ నివారణకు అవసరమైన విధంగా అంగన్‌వాడీ టీచర్లు పని చేసే విధంగా ప్రభుత్వ పరంగా వారికి ఎప్పటికప్పుడు శిక్షణ ఇస్తున్నప్పటికీ దానిని ఆచరణరూపంలో పెట్టడానికి మన పర్యవేక్షణ అవసరమని, అందుకు సర్పంచ్‌లు కూడా దీనిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అడిషనల్ కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా పిల్లల్లో అతి తక్కువ, తక్కువ పోషణ లోపాలను పర్యవేక్షణతో కూడిన అనుబంధ ఆహార కార్యక్రమం ద్వారా ఎలా అధిగమంచవచ్చనే దానిపై ఐసిడిఎస్ అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ అవగాహన సదస్సులో డిడబ్ల్యూఓ నర్మద, డిపిఓ సాయిబాబా, డిటిడిఓ ఎర్రయ్య, ఎంపిపి సుజాత, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు కాసిం, సర్పంచ్ రమేష్‌నాయక్, సిడిపిఓ నిలోఫర్‌అజ్మీ, వైద్యాధికారి సాయినాథ్‌లు పలు సూచనలు చేయగా మండలంలో లోపపోషణ గల గ్రామాలుగా గుర్తించిన 29 గ్రామపంచాయతీల సర్పంచ్‌లు, పంచాయతి కార్యదర్శులు, వైద్య సిబ్బంది, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, పోషణ్‌అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్పెషల్ సమ్మర్ రివిజన్ ఆఫ్ ఫోటో ఎలక్షన్ రోల్




**జనగామ, నవంబర్ 9, ప్రభాతవార్త:**

స్పెషల్ సమ్మర్ రివిజన్ ఆఫ్ ఫోటో ఎలక్షన్ రోల్- 2023 కార్యక్రమంలో భాగంగా, ఎన్నికల పాఠశాల (చువాన్)పై అవగాహన సదస్సును జనగామ జిల్లా కేంద్రం, దర్మకంచ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య మాట్లాడుతూ ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు ఒక వజ్రాయుదమని, మీరందరు కాభోయే భావి భారత పౌరులని మీ ఇంట్లో ఎవరైనా(18) సంవత్సరాలు నిండిన వారు ఉంటే ఓటరుగా నమోదు చేసుకోవాలని వారికి చెప్పాలన్నారు. ఓటు హక్కును నిజాయితీగా, నిస్వార్థ్యంగా ఉపయోగించుకొనేలా మీ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. కొత్త ఓటరుగా నమోదు ఫారం- 6 ద్వారా ఓటు హక్కులను నమోదు చేసుకోవాలని చెప్పారు. ప్రజాస్వామ్య మార్పు కొరకు ఓటు హక్కు వినియోగించుకోవాలంటే ఓటరు నమోదు చేసుకోవాలని చెప్పారు. రాజ్యాంగ బద్ధంగా కేవలం ఓటు హక్కు ద్వారా మాత్రమే ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడం జరుగుతందని అందుకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఓటు హక్కును వారి సంబంధిత ఏరియాలో ఉన్న బీఎల్‌వో బూత్ లెవల్ అధికారిని సంప్రదించాలని చెప్పారు. అనంతరం పాఠశాల పిల్లలు ఓటరు నమోదు, ఓటు హక్కు ప్రాధాన్యత గురించి అడిగి ప్రశ్నలకు కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, కూలంకుశంగా పిల్లలకు అర్ధమయ్యే విధంగా సమాధానాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుమోహన్, డీఆర్డీవో రామిరెడ్డి, స్థానిక తహసీల్దార్ రవీందర్, ప్రభుత్వ బాలుర పాఠశాల హెడ్‌మాస్టర్ ప్రకాశం తదితరులున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన జడ్పీ చైర్మన్ సుధీర్

### ఐకేపీ ధాన్యం కొనుగోలు చేస్తే రైతులకు మహిళా సంఘాలకే లాభం : జడ్పీ చైర్మన్ సుధీర్

**భీమదేవరపల్లి, నవంబర్ 9, ప్రభాతవార్త**

మండల పరిధిలో ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలని జడ్పీ చైర్మన్ సుధీర్ ప్రారంభించారు. బుధవారం కొనుగోలు కేంద్రాలయిన వంగర, చంటయ్య పల్లి గ్రామాల్లో ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ ఐకేపీ కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుకు మహిళా సంఘాల సభ్యులకు ఆర్థిక లాభాలు పొందవచ్చని దళారీ వ్యవస్థల వల్ల రైతులు నష్టపోకుండా ఉండేందుకే మరికొన్ని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో దేశంలోనే ఎక్కడాలేని పథకాలను రైతు పక్షాన ప్రవేశపెట్టి రైతుబంధు రైతు భీమా లాంటి పథకాల ద్వారా రైతులను ప్రోత్సహిస్తూ కేసీఆర్ రైతు పక్షపాతి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్, జడ్పీటీసీ రవి డీపీఎం ప్రకాష్ వంగర సర్పంచ్ ఆలూరి రజిత చంటయ్యపల్లి సర్పంచ్ గుంటి ఓదెలు కొత్తకొండ ఎంపీటీసీ రాజమణి శ్రీనివాస్ ఏపీఎం దేవానంద్, మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మార్పాటి మహేందర్ రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ లాజరస్ మహిళా సంఘాల నాయకురాలు మాధవి రోహిణీ రజిత పద్మ సబితా కమల సిసిలు సదానందం సతీష్ తదితర రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి క్రీడా పోటీలకు మేనేజర్‌గా గంగిశెట్టి మనోజ్‌కుమార్

**జనగామ, నవంబర్ 9, ప్రభాతవార్త**



ఈ నెల 11 నుంచి 15 వరకు అస్సాం, గౌహతిలో జరిగే జాతీయ స్థాయి జూనియర్ అథ్లేటిక్స్ పోటీలకు గంగిశెట్టి మనోజ్‌కుమార్ తెలంగాణ టింకు మేనేజర్‌గా నియమింపబడ్డారు. వీరి నియామకం పట్ల జనగామ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెద్ది వెంకటనారయణగౌడ్, కోశాధికారి ఆవుల అశోక్, ఆర్గనైజింగ్ సెక్రటరి చంద్రశేఖర్‌రెడ్డి, అసోసియేషన్ ప్రతినిధులు శ్రీవాసు, రంజిత్, సురేష్, గజ్జిల్లి రాజు, సుధారాణి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గంగిశెట్టి మనోజ్‌కుమార్ మాట్లాడుతూ మేనేజర్‌గా నియామకం పట్ల సహకరించిన తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ అద్యక్ష కార్యదరు ్శలు శ్రీస్టాండ్లీ జోన్స్, సారంగపాణిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఓటర్ జాబిత ప్రచురణను పారద్శంగా నిర్వహించాలి

### కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

ముసయిదా ఓటర్ జావితా ప్రచురణను పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు తెలిపారు. బుదవారం కలెక్టర్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ ఓటరు దృవీకరణ గరుడ యాప్ ఆధార్, అనుసంధానం వంటి పలు అంశాలపై రాజకీయ ప్రతినిధులు, అధికారులకు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లు నమోదు నిరంతరం ప్రక్రియ అని ఓటర్ల నమోదుకు జనవరి 1, 2023 ప్రామాణికంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పించేలా కార్యచరణ అమలు చేసామని తెలిపారు. జిల్లాలో ఓటరు జాబితా నమోదు ప్రక్రియపై అన్ని రాజకీయ ఓటర్ల జాబితాల్లో ఉన్న లాజికల్ పొరపాట్లు, డెమో గ్రాఫికల్ పొరపాట్లను పూర్తి స్థాయిలో సవరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో బూత్ స్థాయి అదికారులు ఇంటింటి సర్వే ఆధారంగా మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన వారి పేర్లను జాబితా నుండి తొలగిస్తూ వాటిని ప్రత్యేకంగా రూపొందించాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండి నూతనంగా ఓటు హక్కు పొందుతున్న వారి జాబితా రూపొందించాలని, అదే సమయంలో వివిధ వయసులో గల వారి జాబితాను సిద్దం చేయాలని అధికారులకు సూచించారు.

## జంతువధశాల వేలం

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

గ్రేటర్ వరంగల్ బల్దియా పరిధిలోగల వరంగల్, ఖాజీపేట ప్రాంతాల్లో గల జంతు వధశాలలకు పారదర్శకంగా వేలం పాటలు నిర్వహించినట్లు డిప్యూటీ కమీషనర్ అనిసుర్ రషీద్ తెలిపారు. వరంగల్, హన్మకొండ, ఖాజీపేట ప్రాంతాల్లో కబేలాల నిర్వహణకు బుధవారం వేలం పాట నిర్వహించనున్నట్లు ఆసక్తి గల వారు పాల్గొనాలని కోరుతూ బల్దియా తరపున పత్రికల్లో ప్రకటన ఇవ్వడం జరిగిందని, బల్దియా ముఖ్య ఆరోగ్యాధికారి, వెటర్నరీ డాక్టర్, పర్యవేక్షకుల సమక్షంలో డిప్యూటీ కమీషనర్ ఛాంబర్‌లో వేలంపాటలు నిర్వహించడం జరిగిందని, వరంగల్ ఖాజీపేట ప్రాంతాల జంతు వధశాలలకు వేలం పాట పూర్తి చేయడం జరిగిందని అనివార్య కారణాల వల్ల హన్మకొండ వధశాల వేలం పాట నేటికి వాయిదా వేయడం జరిగిందని ఆయన అన్నారు. వరంగల్ జంతు వధ వేలంకు సంబంధించి నాగరాజు సత్యనారాయణ అనే వ్యక్తులు వేలంపాటంలో పాల్గొనగా నాగరాజు రూ. 7లక్షల 32వేలకు వేలంలో దక్కించుకోవడం జరిగిందని, ఖాజీపేట జంతువధ వేలం కు సంబంధించి ఎండీ సర్వర్, ఎండీ వాజీద్‌లు వేలం పాటలో పాల్గొనగా రూ. 2లక్షల 32వేలకు వాజీద్ దక్కించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం హెచ్ఓ డాక్టర్ జ్ఞానేశ్వర్, వెటర్నరీ డాక్టర్ గోపాల్ రావు, పర్యవేక్షకులు దేవేందర్ పాల్గొన్నారు.

## సాధారణ కాన్పులు జరగాలి

**మహబూబాబాద్, నవంబర్ 09, ప్రభాతవార్త:**

సాధారణ కాన్పులు ఎక్కువగా జరిగే విధంగా సహకరించాలని జిల్లా వైద్యాధికారి హరీష్ రాజ్ కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వైద్యాధికారి కార్యాలయంలో ప్రైవేట్ నర్సింగ్ హోమ్ డాక్టర్లతో సాధారణ కాన్పులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రైవేట్ నర్సింగ్ హోమ్‌లలో సి సెక్షన్ ఆపరేషన్లు ఎక్కువగా జరుగుతున్నాయని, జిల్లాలో 75 శాతం సిసెక్షన్ ఆపరేషన్లు జరుగుతున్నాయని, వాటిని అన్ని తగ్గించి నార్మల్ డెలివరీ అయ్యేటట్లుగా చూడాలని కోరారు. ప్రతి నెలలో 100 శాతం నార్మల్ డెలివరీలు అయ్యేవిధంగా నర్సింగ్ హోమ్ డాక్టర్లందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపవైద్యాధికారి అంబరీష, వైద్యులు ఉమాగౌరి, మురళీధర్, బిందుశ్రీ, మహేందర్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, కె.వి. రాజు, రుక్మొద్దీన్, ప్రైవేట్ నర్సింగ్ హోం డాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

